# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

బుధవారం 10-09-2025 పేజీలు : 13




## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌ను
# తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి
- హాస్టల్ లో సదుపాయాలు బాగుండాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి): విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

మిగతా 10లో...



# ఘనంగా కాళోజీ జయంతి

**కాళోజీ విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి): ప్రముఖ కవి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ కాళోజీ జంక్షన్ లోని కాళోజీ నారాయణరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## ఇందిరమ్మ లబ్దిదారుల
# పరేషాన్

- ఇళ్ల నిర్మాణాలతో అమాంతం పెరిగిన రేట్లు
- ట్రాక్టర్ ఇటుక రూ.12 నుంచి రూ.19 వేలకు
- ఇసుక ట్రాక్టర్‌కు రూ. 2 వేలు పెంపు - ఉచిత కూపన్లు ఉత్తుత్తివే
- కంపెనీల పోటీ, డిమాండ్ లేక తగ్గిన సిమెంటు, ఐరన్ రేట్లు



వరంగల్, సెప్టెంబరు9 : పేదలకు సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. వ్యాపారులు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి అమ్ముకుంటూ లబ్ధిదారులను దోచుకుంటున్నారు. వస్తువు ధర పెరగాలంటే ఆ వస్తువు తయారీకి ఉపయోగించే ముడిసరుకుల ధరలు, ఇతర ఉత్పత్తి వ్యయం అధికమవ్వాలి. ఎలాంటి ఉత్పత్తి వ్యయం పెరగకుండా కేవలం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఉన్న డిమాండ్‌ను ఆసరా చేసుకొని ధరలు అమాంతం పెంచేశారు. ఈ ధరలను నియంత్రించాల్సిన యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి లక్ష్యానికి పెరిగిన రేట్లు తూట్లు పెడుతున్నాయి.

మిగతా 13లో...

## 12 న తహసిల్దార్ ఆఫీస్ ముట్టడికి తరలిరండి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ ఈనెల 12 న తహసిల్దార్ కార్యాలయాల ముట్టడికి వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా తాసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం పిలుపునివ్వడం జరిగిందనీ అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగులకు వృద్ధులకు వితంతువులకు పింఛన్ పెంచాలని లేకపోతే స్థానిక ఎలక్షన్లో చిత్తుచిత్తుగా ఓడిస్తామని హెచ్చరించారు. వికలాంగుల మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య మాట్లాడుతూ. వికలాంగులకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని మా బాధను ప్రభుత్వం పట్టించుకోవాలని జాప్యం చేయకుండా తక్షణమే పింఛన్లు పెంచాలని అదేవిధంగా కొత్త ఫించనులను కూడా మంజూరు చేయాలని వికలాంగులకు న్యాయం చేసే వరకు నిరంతరం పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ వి హెచ్ ఎస్ మండల అధ్యక్షుడు వీరగంటి సమ్మయ్య,అంబటిపల్లి విహెచ్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుమల చారి, మహాదేవపూర్ ఎమ్మార్పీఎస్ గ్రామ కార్యదర్శి లింగాల సుశాంత్ పాల్గొన్నారు.

## భూపాలపల్లి టౌన్ సి.ఐ నరేష్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

### భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్.




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 9:** జయశంకర్ జిల్లా భూపాలపల్లి లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతువులు వికలాంగుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా, భూపాలపల్లి టౌన్ సిఐ నరేష్ అతీ ఉత్సాహంతో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం మరియు దురుసుగా మాట్లాడడం జరిగింది. అదేవిధంగా శాంతియుతంగా వికలాంగుల వృద్ధుల పెన్షన్ పెంచాలని ధర్నా చేస్తున్న మాపై మరియు వృద్ధులు వికలాంగులు వితంతువుల పై కూడా లాటి చార్జ్ చేసిన సీఐ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, వెంటనే విధుల నుండి తొలగించాలని భూపాలపల్లి ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యాంబాబు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా నాయకులు అంబాల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తల సమక్షంలో భూపాలపల్లి పోలీస్ స్టేషన్ లో సిఐ నరేష్ పై కేసు పెట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు బోల్లి బాబు మాదిగ ,నోముల శ్రీనివాస్ మాదిగ ,తూటిచెర్ల దుర్గయ్య మాదిగ , దోర్నాల రాజేందర్ మాదిగ ,మెరుపటి అశోక్ మాదిగ ,రేణిగుంట్ల రవి మాదిగ జీడి రాజన్న మాదిగ ,సిరిపంగా చంటి మాదిగ ,ఎర్ర భద్రయ్య మాదిగ దోర్నాల భరత్ మాదిగ, బోడికల శ్రీకాంత్ మాదిగ, ఓనపాకల కుమార్, మాదిగ ఒంటేరు రాజేష్ మాదిగ ,సిరికొండ సునీల్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ ఎండి 320 అవార్డు నైట్ లో అవార్డ్స్ అందుకున్న ములుగు లయన్స్ సభ్యులు




**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** లయన్స్ ఇంటర్నేషనల్ ఎండి 320 మల్టిపుల్ అవార్డు నైట్ కార్యక్రమం కేబీఎన్ కన్వెన్షన్,కొంపల్లి హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా జరిగింది. 2024- 25 సంవత్సర కాలానికి 8 డిస్ట్రిక్ట్ ల నుండి లయన్స్ సభ్యుల సేవలు గుర్తించి వారికి మల్టిపుల్ లెవల్లో ప్రత్యేకమైన అవార్డుతో లయన్ జి. బాపురావు ఐపిడిజి చైర్మన్ ఎల్ సిఓఐ ముఖ్యఅతిథిగా,సునీల్ కుమార్ పిఐడిసిఏ 6 ఏరియా లీడర్,ఎండి 320 ఏరియా మల్టిపుల్ కౌన్సిల్ సభ్యులు,8 డిస్టిక్ల గవర్నర్ల సమక్షంలో సేవా కార్యక్రమాలు చేసిన లయన్స్ సభ్యులను ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ నుండి 2024- 25 కాలంలో అనేక సేవా కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించినందుకుగాను లయన్ చుంచు రమేష్ సెక్రటరీ,లయన్ సానికొమ్మ రవీందర్ రెడ్డి ట్రెజరర్ లను ముఖ్యఅతిథుల చేతుల మీదుగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా లయన్ జి. బాపురావు,లయన్ ఆర్. సునీల్ కుమార్ లు మాట్లాడుతూ..ఇండియాలో ఎండి 320 చాలా ప్రత్యేకత ఉందని సేవా కార్యక్రమంలో ఇంటర్నేషనల్ లెవల్ లో ముందుంటారని అన్నారు రాబోయే కాలంలో కూడా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఇంటర్నేషనల్ లెవల్లో అవార్డులు తీసుకోవాలని అన్నారు. మెంబర్షిప్ గ్రోత్ లో కూడా ఇంటర్నేషనల్ లెవెల్ లో ఎండి 320 ముందుందని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డ్స్ అందుకున్న లయన్స్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల గోపాలరావు గ్యాట్ ఏరియా లీడర్,దీపక్ భట్టాచార్జి ఎల్ సిఐఎఫ్ ఏరియా లీడర్, లయన్ రాజేంద్రప్రసాద్ కౌన్సిల్ చైర్మన్,నరేందర్ రెడ్డి ఎల్ సిఎఫ్ ఏరియా లీడర్, కౌన్సిల్ టీం రాజిరెడ్డి, మోహన్ రావు,హరీష్ రెడ్డి, వెంకటేశ్వరరావు,శివ ప్రసాద్,మల్లారెడ్డి,ఎనిమిది డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఉప గవర్నర్లు రెండవ గవర్నర్లు లయన్స్ లీడర్స్ లయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు



**తరిగొప్పుల, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** తరిగొప్పుల గ్రామానికి చెందిన ఈనాడు రిపోర్టర్ మేరుగు తిరుపతి గారి తండ్రి మేరుగు ఎల్లయ్య గారు అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఎల్లయ్య గారి మరణవార్త తెలిసి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. తండ్రిని కోల్పోయిన తీరని లోటుతో రిపోర్టర్ తిరుపతి తీవ్ర విచారంలో మునిగిపోయారు.. ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తిరుపతితో ఫోన్ ద్వారా మాట్లాడి పరామర్శించారు. అలాగే జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అర్జుల సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామెర ప్రసాద్, గ్రామ యూత్ అధ్యక్షుడు దామెర మైకల్, సీనియర్ యూత్ నాయకుడు ఉదయ్ కిరణ్ కూడా తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పరామర్శించిన వారిలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, గ్రామ శాఖ అధ్యక్షులు అంకం రాజారాం, చెన్నూరి సంజీవులు, మాజి సర్పంచ్ ప్రభుదాస్, బత్తిని సురేందర్, యాటెల్లి ఉప్పలయ్య, కథ టోనీ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మకూర్ పాఠశాలలో ఘనంగా కాళోజీ జయంతి వేడుకలు





**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట//** నర్మె ట్టబిబి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, బొమ్మకూర్ లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ అధికారి శ్రీ యం. ఐలయ్య గారు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కీర్తి రమేష్ గారు, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి సుజాత, అంగన్వాడీ టీచర్ నాగమణి , గ్రామ ప్రముఖులు సత్యనారాయణ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభకు అధ్యక్షత వహించిన వారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు . ఈ సందర్భంగా అతిథులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యాశాఖ అధికారి శ్రీ యం. ఐలయ్య గారు మాట్లాడుతూ %–% "కాళోజీ గారి రచనలు సాధారణ ప్రజల మనసు దోచుకున్నాయి. ఆయన కవిత్వం మన సమాజానికి దిక్సూచి లాంటిది. ఆయన చెప్పినట్లు 'మనిషి మానవత్వంతో బ్రతకాలే గాని కులమతాలతో కాదు' అనే ఆలోచనను విద్యార్థులు మనసులో పెట్టుకోవాలి" అన్నారు. కాంప్లెక్స్ %ఎవీ% కీర్తి రమేష్ మాట్లాడుతూ %–% "కాళోజీ గారి 'ఒక సిరా చుక్క' కవిత ఎంత చిన్నదైనా, అది మానవ హృదయాలను కదిలించగల శక్తి కలిగి ఉంది. ఆయన పద్యం పద్యం ఒక సామాజిక పాఠం. విద్యార్థులు ఆయన రచనల ద్వారా న్యాయం, సమానత్వం నేర్చుకోవాలి" అని పేర్కొన్నారు. పాఠశాల %ఎవీ% మెరుగు రామరాజు మాట్లాడుతూ %–% "కాళోజీ గారు 'ప్రజలే నా దేవుళ్లు' అన్నారు. నిజానికి విద్యార్థులే మన భవిష్యత్తు. వారు కాళోజీ గారిఆలోచనలతోపెరిగితే సమాజం మరింత వెలుగొందుతుంది'' అనిఅభిప్రాయపడ్డారు. కాళోజీజయంతినందర్భంగా విద్యార్థులకుఅరటిపండ్లు సమకూర్చిన పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ రాజ్ కిరణ్ గారిని అందరూ అభినందించారు. అనంతరం కాళోజీ జీవిత విశేషాలతో కూడిన ఫోటో గ్యాలరీని అతిథులు, విద్యార్థులతో కలిసి సందర్శించి తిలకించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా కాలోజీ జయంతి,తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలు



**పర్వతగిరి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నవీన్ కుమార్ మాట్లాడుతూ మాతృదేశాన్ని, మాతృభాష పట్ల అమిత ప్రేమను కలిగి ఉండడమే కాలోజికిచ్చే అసలైన నివాళి అని అన్నారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు మాట్లాడుతూ కాళోజి నా గొడవ గ్రంథంలోని పుట్టుక అనేది పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అన్నట్లుగా విద్యార్థులు ఎదగాలని అన్నారు. తెలుగు భాష పండితులు డాక్టర్ మడత భాస్కర్ మాట్లాడుతూ బడి పలుకుల భాష కన్నా పలుకుబడుల భాషకు పట్టం కట్టాలని కాలోజీ కవితలను విద్యార్థులు నేర్చుకోవాలని సూచించారు. స్టాఫ్ సెక్రటరీ వీ పరశురాములు మాట్లాడుతూ కాళోజీ జీవితం మన తెలంగాణ ప్రజలకు గర్వకారణమని ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు డి రాధాకృష్ణకుమారి, బి రేఖ, కే శ్రీధర్, దటి శాంతి కిరణ్ , ఆర్ అశోక్ కుమార్, ఏమనోహర్, పి అనిల్ కుమార్, ఎస్ వెంకన్న, ఏ పార్వతి, డాక్టర్ ఎం రాజలక్ష్మి,ఎం శ్వేత, విద్యార్థినిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలీ

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు శాఖల వారిగా చేయాల్సిన ఏర్పాట్లుపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, అగ్నిమాపక, వైద్య, ఆర్టీసీ, విద్యుత్తు, ఉద్యాన, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, జాతీయ రహదారులు, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ2027 సంవత్సరంలో జరుగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుగానే భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలపై సమగ్ర కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, వైద్య, రవాణా, భద్రత తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాల్సిన అవసరం ఉన్నందున రానున్న 3 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఘాట్ల వద్ద శుభ్రత, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక వసతి గృహాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా తక్షణం శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా కవి కాళోజి జయంతి వేడుకలు

**తహసిల్దార్ శ్రీనివాస్**



**రాయపర్తి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం రాజుల పాలనపై పోరాడిన ధిక్కార స్వరం కాళోజి నారాయణరావు అన్నారు. పలుకుల భాష కాదు పలుకుబడుల భాష అన్న మేధావి తెలంగాణ భాషావేత్త వైతాళికుడు స్వర్గీయ కాలోజీ నారాయణరావు అన్నారు. ఆయన జన్మదినాన్ని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకోవడం ప్రతి ఒక్కరు గర్వంచ తగిన విషయము అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ చంద్రమోహన్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బీజేపీ మైనార్టీ జిల్లా నాయకుడ్ని పరామర్శించిన సంగెం మండల అధ్యక్షులు డీ.చంద్రమౌళి(సి.ఎం)



**సంగెం,సెప్టెంబర్09(ప్రజాజ్యోతి):** మండలంలోని తీగరాజుపల్లి గ్రామానికి చెందిన బిజెపి మైనారిటీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా తండ్రి మృతిచేందగా వారి స్వస్థలం కొత్తగూడెం మండలం ఎదలపెల్లి గ్రామం మహబూబాబాద్ జిల్లా గ్రామంలో అంత్యక్రియలకు మంగళవారం రోజున బిజెపి మండల పార్టీ అధ్యక్షులు డి.చంద్రమౌళి(సి.ఎం) హాజరై పరామర్శించారు.పరామర్శించిన వారిలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల శ్యామ్, మండల కార్యదర్శి డి.కుమారస్వామి ఉన్నారు.

# ఘనంగా ప్రజా కవి కాళోజి జయంతి ఉత్సవాలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలోని విద్య వనరుల కేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, సాహితి మిత్రులు ప్రజా కవి కాళోజి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సాహితివేత్తలు తెలంగాణ తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలంగాణ మాండలికం గొప్పతనాన్ని వివరించారు. కాళోజి నారాయణరావు తను తెలంగాణ మాండలికంలో చేసిన రచనలు అన్యాయాలను ప్రశ్నిస్తూ దోపిడి దౌర్జన్యాలను ధిక్కరిస్తూ తెలంగాణ ప్రజలను చైతన్యవంతం చేసి తెలంగాణ సాయుధ పోరాటం మొదలు మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఉద్యమాల స్పూర్తిని రగిలించాయన్నారు. ఎవరు ఏ ప్రాంతంలోకి వెళ్లిన తన మనసు విప్పి మాట్లాడుకునే సులభతరమైన భాష తెలంగాణ భాష అని మన భాష మన యాస మన సంస్కృతిని కాపాడుతూ భావితరాలకు అందించాలని తెలియజేశారు.అనంతరం కవులు సాహిత్య అభిమానులు కవితలను పఠించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ కళ్యాణి, పిఆర్ టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, జిల్లా చెకుముఖి కన్వీనర్ సాంబయ్య బొట్ల, ప్రధానోపాధ్యాయులు బొమ్మన తిరుపతి రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల జోలికొస్తే ఊరుకోము



**తరిగొప్పుల సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే బంజారాల శాంతిర్యాలీకి బయలుదేరిన లంబాడి సంఘం నాయకులు స్థానిక చౌరస్తాలో సమావేశమై ప్రజలకు సందేశం ఇచ్చారు.గిరిజన లంబాడి (ఎల్ -జేఏసీ) జిల్లా కో-కన్వీనర్ బానోతు రామకోటి నాయక్, బుక్య జూ%శీ%లాల్ నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్ తెగల (ఎస్. టీ) నుంచి లంబాడీలను వేరు చేయాలని కుట్ర వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.గిరిజన బిడ్డలు ఒకే తాటిపై వచ్చి, కుట్ర చేస్తున్న వారిపై రాజ్యద్రోహం కేసులు పెట్టి వారిని జైలుకు పంపాలని చెప్పారు.అలాగే, గిరిజనులకు కావలసిన సంక్షేమ పథకాల వివరాలు ఇచ్చి, వారికి రావాల్సిన ఫలాలు అందాలని తెలిపారు. ఎవరైతే లంబాడీలను గిరిజన రిజర్వేషన్ నుంచి తొలగించాలనుకుంటున్నారో, వారు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ వెంటనే వాపస్ తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.సమావేశం అనంతరం నాయకులు స్లోగన్లు ఇచ్చి ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే బంజారాల శాంతిరాలికి బయలుదేరారు.కార్యక్రమంలో భూక్య జూంలాల్ నాయక్, మూడవత్ రాజు నాయక్, ధరావత్ లక్ష్మణ్ నాయక్, భూక్యా రవి నాయక్, జాటోత్ భీమ్ సింగ్ నాయక్, బానోతు సోమ్లా నాయక్, ముఖ్య రాజశేఖర్, బానోతు అంజయ్య మోహన్, బుక్య శివరాం, లావుడియా ఫుల్ సింగ్ నాయక్, మాన్సింగ్ నాయక్, రాంచందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



**తరిగొప్పుల సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం గ్రామం లో కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామ కార్యదర్శి కంకటి రవీందర్ కాళోజి నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి, ఆయన సేవలను స్మరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కాళోజి నారాయణ తెలుగు సాహిత్యంలో, ప్రజా ఉద్యమాలలో చేసిన కృషి అమూల్యంగా ఉంది. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు దైనందిన జీవితంలో అనుసరించాలి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల, పరుశరాములు, ఇతర సిబ్బంది పాల్గొని కాళోజి నారాయణకి ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా పద్మ విభూషణ్ ప్రజాకవి కాళోజీ జయంతి వేడుక

## తెలంగాణ ప్రజల భాష ఉద్యమ కేరటం కాళోజీ

### తెలంగాణ తొలి పొద్దు కాళోజీ౹జి జే సీ ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి



**ప్రజా జ్యోతి న్యూస్ జనగామ//**
స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మక%శీ%చ జనగామలో జరిగిన కాళోజీ జయంతి వేడుకలో 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి-అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు గారని, రాజకీయ వ్యంగ్య కవిత్వం వ్రాయడంలో కాళోజీ దిట్ట అని 'నా గొడవ' పేరిట సమకాలీన సామాజిక సమస్యలపై నిర్మొహమాటంగా, నిక్కచ్చిగా, కటువుగా స్పందిస్తూ పాలకులపై అక్షరాయుధాలను సంధించి ప్రజాకవిగా కీర్తిగడించాడని కళాశాల ప్రిన్సిపాల్ నాముని పావని కుమారి అధ్యాపకులను మరియు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరిపెల్ల రవిప్రసాద్ విద్యార్థులతో. నా గొడవ పుస్తకంలో "పుట్టుక నీది, చావు నీది, బతుకంతా సమాజానిది " అని "సామాన్యుడే నా దేవుడు" అని, " హింస తప్పు...రాజ్య హింస.....మరీ తప్పు" అని "తొలగి తొవ్వని%శీ%చువాడు ఎవడు......తోసుకుపోవాలి.....గాని అని తన రచనల ద్వారా మేల్కొల్పిన ప్రజా కవిగా, తెలంగాణ భాషా కవిగా, తెలంగాణ తొలి పొద్దుగా కాళోజీ నిలిచారాన్నారు."కాళోజీ నారాయణరావు లేదా కాళోజీ తెలంగాణ ప్రజల ప్రతీ ఉద్యమం యొక్క ప్రతిధ్వనిగా కొనియాడబడతాడు. ఆయన రాజకీయ సాంఘిక చైతన్యాల సమాహారం.కవిత్వం వ్రాసిన ప్రజాకవి. హక్కులడిగిన ప్రజల మనిషి. ఉద్యమం నడిపిన ప్రజావాది. మొత్తంగా తెలంగాణ జీవిత చలనశీలి కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా ఆయన తన కలం ఎత్తాడు. ఆయన స్వాతంత్ర్యసమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడని కళాశాల తెలుగు అధ్యాపకులు భూక్యా సేవా విద్యార్థులకు తెలిపారు.కాళోజీ చేసిన సేవాలకు 1992లో భారతదేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ పొందాడని, ఆయన జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవం గా చేసి గౌరవించిందని, వరంగల్ లో నెలకొన్న వైద్య విద్యాలయానికి ఆయన పేరు పెట్టబడిందని,కాళోజి నారాయణరావుకికాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ వారు డాక్టరేట్ ప్రదానం చేసారని కళాశాల స్టూడెంట్ కౌన్సిలింగ్ ఆఫీసర్ డాక్టర్ వస్కుల శ్రీనివాస్ కార్యక్రమంలో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శేఖర్, శ్రీకాంత్ రెడ్డి, వరుధిని, రజిత, గణేష్, ఇశ్రాత్ భాను, ముక్తాదిర్, నాగేందర్. కరుణాకర్ , ప్రియదర్శిని, రేఖ,శంకర్, షహనాజ్ మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

### -ఎంసీపీఐయు పార్టీ కామ్రేడ్ ఎం.డి ఇస్మాయిల్



**సంగెం,సెప్టెంబర్09(ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం పాలకులు రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచి రైతుకు ఎలాంటి నష్టం కలగకుండా చూడాల్సిన బాధ్యత పాలకుల మీద ఉన్నదని,లేనిపక్షంలో రైతులందరిని సమీకరించి ఎక్కడికక్కడ ప్రజా ఆందోళన చేపడతామని,ఈ ఆందోళనకు పాలకులే బాధ్యత వహించాలని మండల కార్యదర్శి కామ్రేడ్ ఇస్మాయిల్అన్నారు.మంగళవారం రోజున మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఎంసీపీఐయు మండల కమిటీ సమావేశం కామ్రేడ్ గోనె రామచందర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి మండల కార్యదర్శి కామ్రేడ్ ఇస్మాయిల్ హాజరై మాట్లాడుతూ...పాలకుల వల్లనే ఈ యూరియా కొరత వచ్చిందని రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచకపోవడం అంచనా ప్రకారం పంపిణీ చేయకపోవడం రైతులు అనేక కష్టాలు పడి ఉదయం 5 గంటల నుండి ఒక్క బస్తా గురించి లైన్ లో నిలబడి ఒకపక్క సొమ్మటిల్లు పోయినప్పటికీ రత్తాలు కారుతున్నప్పటికీ ఒక్క బస్తీఅసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ ఒక్క బస్తా తీసుకుపోయి ఎన్ని ఎకరాల తీయాలి పంటలకు సరైన సమయంలో ఎరువులు అందించకపోతే పంటలు దిగుబడి రావని అన్నారు.అది పాలకులకు కూడా తెలుసు కానీ ఇవన్నీ తెలిసి కూడా ఇప్పటివరకు రైతులకు సరిపడా యూరియా అంతేకపోవడం రైతు లేక పంటలు నష్టపోయే అవకాశం ఉన్నది రైతులు ఎన్ని పెట్టు సరైన సమయంలో ఎరువులు వేయకపోతే దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి చేతికి రాక రైతులు నష్టపోయి దివాలా తీసే అవకాశం ఉన్నదని అన్నారు.ఈ పాలకుల వల్ల రైతులు నష్టపోయే అవకాశం ఉన్నదని రైతులారా మేలుకోండి ఈ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన బాధ్యత కూడా రైతుల మీద ఉన్నదని డబ్బులు పెట్టి కొన్నప్పటికూడా యూరియా అందుబాటులో లేదని అదే రైతు పండించిన పంట లైన్ లో నిలబడి అట్టి బియ్యంను పాలకులు నిలబడి ఆ బియ్యం బస్తాను కొనుగోలు చేసిన అప్పుడు పాలకులకు తెలుస్తది కష్టం ఏంది అనేది ఇప్పటికైనా యూరియా కొరత లేకుండా చూడండి.ఈ కార్యక్రమంలో గోనె రామచందర్ రౌతు శ్రీనివాస్ డి రాజు జక్క అశోక్ పాపయ్య ఉప్పలయ్య సాంబయ్యలు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

### మండల విద్యాశాఖ అధికారిణి. బైరి సరళ



**చేన్నరావుపేట సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**
చెన్నారావుపేటమండలకేంద్రము లోని ఎం.ఆర్.సి.కార్యాలయం లో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ను మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఎం.ఈ. ఓ.మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో కాళోజీ నారాయణరావు పాత్ర గురించి ,అతని రచనలు గురించి క్లుప్తంగా వివరించారు ఎం.ఆర్.సి.కార్యాలయం లో కాళోజీ జయంతి సందర్భంగా ఎం.ఈ. ఓ.మరియు ఎం.ఆర్.సి.సిబ్బంది మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.సి. సిబ్బంది.అల్లం స్వప్న,మంద అశోక్,నర్మెట్ట యాదగిరి, సిఆర్పి లు ముదురుకోల్ల సంపత్,భూక్యా స్వామి,కందిక శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# గిర్మాజీపేట ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ తూర్పు9 సెప్టెంబర్ ప్రజాజ్యోతి:**
వరంగల్ ఆటోనగర్ లోని గిర్మాజీపేట ప్రభుత్వ, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అక్షయ పాత్ర వారిచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులకు రుచి గురించి అడిగి తెలుసుకుని, నిర్వాహకులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. ఆపై హైస్కూల్ తరగతులను సందర్శించి, పదవ తరగతివిద్యార్థుల తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల పఠన సామర్థ్యాన్ని పదిశీలించి, పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి, వారి విషయావగహన పరీక్షించారు. మెరుగైన బోధన అందించుటకు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల విద్య ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు చెబుతూనే.. జీవిత లక్ష్యం ఏమిటని కుశల ప్రశ్నలను సంధించి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావొద్దని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయం సాధించాలని ఆకాంక్షించారు.మెరుగైన విద్య బోధించాలని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.కలెక్టర్ వెంట డిఆర్ ఓ విజయలక్ష్మి, తహసీల్దార్ ఇక్బాల్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భోపాల్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఎంపీ పి ఎస్ నాయకపోడు కాలనీలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**చేన్నరావుపేట సెప్టెంబర్ 9 ( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండలంలోని ఎంపీ పీస్ నాయకపోడు కాలనీ లో,ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. బొమ్మెర.సతీష్ మాట్లాడుతూ,తాను బ్రతికి ఉన్నంతకాలం తెలంగాణ యాస, బాషా కోసం జీవించి, ప్రజల గొడవే తన గొడవ గా భావించి ఉద్యమాలు చేసిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని,అన్యాయాన్ని ఎదురించినవాడే నాకు ఆరాధ్యుడుబిఅన్యాయాన్ని ఎదురించినపుడే నా గొడవకు ముక్తి, ప్రాప్తి అని, విద్యార్థిని విద్యార్థులు అందరూ కాళోజీ ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్ళాలని సూచించడం జరిగింది .ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు. జాటోత్.పద్మ, సి సి హెచ్ వెంకటమ్మ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్ మరియు మెడికల్ క్యాంపు




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):** నగరంలోని దేశాయిపేట పరిధిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం డాక్టర్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో కిషోర్ రక్ష హెల్త్ స్క్రీనింగ్ మరియు మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపులో ప్రతి విద్యార్థిని పరీక్షించి వారికి ఆరోగ్య సమస్యలు ఉన్నట్లయితే రోగ నిర్ధారణ చేసి సరియైన చికిత్సలు అందించారు. ఏమైనా ఆరోగ్య సమస్యలకు అందుబాటులో లేని వైద్యమునకు ప్రభుత్వ ఉన్నత దవాఖానకు రెఫర్ చేయడం జరిగినది. డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ మెడికల్ క్యాంపు ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము విద్యార్థినీ విద్యార్థులు దేశ సంపద వీరంతా ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అన్ని రంగాలలో రాణిస్తుందని అన్నారు. అందుకొరకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మాతా శిశు సంరక్షణకు విద్యార్థిని విద్యార్థులకు వినూతనమైన పౌష్టిక ఆహార కార్యక్రమమును ప్రవేశపెట్టి అందించడం జరుగుతుంది. ఇందులో ప్రధానంగా పోషణ్ అభయాన్ పథకం కౌమార బాల బాలికలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం లోపం లేకుండా చేయడం ప్రధాన ఉద్దేశం పోషక విలువలు ఉన్న ఆహార వస్తువులపై పెద్ద ఎత్తున ప్రచారం చేయాలి. దీనికోసం ఆశా, ఆరోగ్య, అంగన్వాడీ కార్యకర్తలు నిరంతరం అవగాహన కల్పిస్తున్నారు. వారి యొక్క టాక్ ,టెస్ట్, ట్రీట్ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపినారు. జిల్లా కలెక్టర్ సత్య శారద వినూత్నమైన ఆలోచనలతో వరంగల్ జిల్లాలో కిషోర్ రక్ష కార్యక్రమమును ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలలో వసతి గృహాలలోని విద్యార్థినీ విద్యార్థులను వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా స్క్రీనింగ్ చేసి వ్యాధులను గుర్తించి తగు చికిత్సలు అందించాలని ఆదేశించినారు. వారి ఆదేశ ప్రకారం వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది జిల్లాలోని అన్ని పాఠశాలల్లో వసతి గృహాలలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి మూడు నెలలకు ఒక్కసారి ఈ కార్యక్రమము నిర్వహించి విద్యార్థినీ విద్యార్థులు వారి ఆరోగ్య సమస్యలను వివరించినట్లయితే వారికి తగిన పరీక్షలు చికిత్సలు అందించబడునని అన్నారు. విద్యార్థులలో రక్తహీనత లోపం ఉండడం వలన వారు శారీరకంగా, మానసికంగా ఎదుగుదల లేక వారి మనోవికాసము ప్రగతి వైపు లేకపోవడం నష్టం జరుగుతుందని అట్టి వారిని గుర్తించి వారికి అందించవలసిన పౌష్టిక ఆహారమును గురించి వివరించి అందుబాటులో ఉన్న పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భరత్ కుమార్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిఓ కోర్నేల్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి



**వాజేడు, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రఖ్యాత రచయిత, కవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాజేడు మండల విద్యాధికారి(ఎంఈఓ) తేజావత్ వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు తెలంగాణ మండలిక భాష కోసం చేసిన కృషిని తెలియజేశారు. కాళోజీ పుట్టినరోజు అయిన సెప్టెంబర్ 9న తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిందని, కాళోజీ లాంటి మనస్తత్వం కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారని, తెలంగాణలో భాష, సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ నుండి రాష్ట్రస్థాయిలో కాళోజీ సాహిత్య పురస్కారాన్ని ప్రధానం చేస్తారని, మరణంలో సైతం జీవించి ఉన్న వ్యక్తి కాళోజీ నారాయణరావు అని, కాళోజీ మరణించిన తర్వాత తన శరీరాన్ని వైద్య కళాశాలకు అందించిన ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాళోజీ చేసిన సమాజసేవను గుర్తు చేశారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో, నిజాం వ్యతిరేక ఉద్యమంలో, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజీ నారాయణరావు చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. అప్పుడున్న సమైక్య పాలకులకు వ్యతిరేకంగా ఆయన రాసిన కవిత్వాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పోరిక స్వరూప్ సింగ్, మల్లయ్య, వెంకటరమణి, ఆనంద్, శ్రీకాంత్, కుమార్ బాబు, కంచు ప్రభాకర్, రాజేష్ షిండే, వస్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



**నెక్కొండ, సెప్టెంబర్ 9 (ప్రజాజోతి):** ప్రస్తుత వానాకాలం సీజన్‌కు సంబంధించి మండలంలోని రైతులకు యూరియా పంపిణీ ఈ రోజు నుండి ప్రారంభమైంది. మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పాక్స్) ద్వారా రైతులకు యూరియాను పంపిణీ చేయనున్నారు. యూరియా **పంపిణీ కోసం కేటాయించిన గ్రామాల వివరాలు కింద ఇవ్వబడ్డాయి:** నెక్కొండ పాక్స్: నెక్కొండ, పనికెర, పత్తిపాక, పెద్దకోర్పోలు, గుండ్రపల్లి, అప్పలరావుపేట గ్రామాలకు. నెక్కొండ పాక్స్ బ్రాంచ్ దీక్షకుంట: దీక్షకుంట, ముదిగొండ, సీతారాంపూర్ గ్రామాలకు. రెడ్లవాడ పాక్స్: రెడ్లవాడ, గొట్లకొండ, సాయిరెడ్డిపల్లి గ్రామాలకు. పాక్స్ రెడ్లవాడ బ్రాంచ్ తోపనపల్లి: తోపనపల్లి, బొల్లికొండ, అలంకాణిపేట, వెంకటాపూర్ గ్రామాలకు. పాక్స్ చంద్రుగొండ: చంద్రుగొండ రెవెన్యూ గ్రామానికి. పాక్స్ సూరిపల్లి: సూరిపల్లి, చిన్న కోర్పోలు, నాగారం గ్రామాలకు. యూరియా కోసం వచ్చే రైతులు తప్పనిసరిగా తమతో పాటు పంటల ఆరోగ్య దీపిక ఎరువుల కార్డు తీసుకురావాలని అధికారులు సూచించారు. కార్డు లేని రైతులకు యూరియా ఇవ్వబడదని తెలిపారు. మండలంలోని రైతులందరూ ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు మిత్రుల సన్మానం




**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 9:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని నిమ్మగూడెం యు.పి.ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు, తోట రాజేందర్ సోమవారం రోజు జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన కార్యక్రమంలో, మహా ముత్తారం మండలం నుండి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికైనందుకు, జిల్లా కేంద్రంలోని మిత్రులందరు రాజేందర్ ను బొకేలు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా తెలంగాణ బాషా దినోత్సవ వేడుకలు

## మోడల్ హై స్కూల్ జూనియర్ కాలేజ్ అమీనాబాద్




**చేన్నరావుపేట సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**కాళోజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాష దినోత్సవాన్ని మంగళవారం నాడు అమీనాబాద్ లోని తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి పూలమాలవేసి నివాళులు అర్పించారు అదేవిధంగా ఉపాధ్యాయులంతా పూలు సమర్పించి ఘనంగా నివాళులు అందజేశారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తెలుగు అధ్యాపకులు సూరిబాబు కాళోజి ఆయన తెలంగాణ భాషకు మరియు తెలంగాణ ప్రాంతానికి చేసిన సేవ గురించి చాలా విషయాలు వివరాలు విద్యార్థులకు తెలియజేశారు అదేవిధంగా తెలుగు ఆచార్యులు నల్లతీగల యాకయ్య కూడా కాలోజీకి సంబంధించిన ఇంకొన్ని విషయాలను ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు, చిత్రలేఖన, పాటల పోటీలు,కాళోజీ నినాదులు సూక్తుల పై పోటీలు నిర్వహించడం జరిగింది దీనిలో విజేతలుగా వ్యాసరచనలో ప్రథమ స్థానం కురిమిండ్ల అమృత ఎంపీసీ సెకండ్ ఇయర్ , ద్వితీయ స్థానం ఎస్ శ్రీనిత్య పదవ తరగతి ఆర్యభట్ట, చిత్రలేఖన పోటీలలో ప్రథమ స్థానం సిలువేరు కీర్తి రేఖ ఎంపీసీ సెకండ్ ఇయర్, ద్వితీయ బహుమతి కుంట శ్రీజ పదవ తరగతి , నినాదాలు సూక్తుల పోటీలో ప్రథమ బహుమతి మిల్కూరి దివ్యశ్రీ పదవ తరగతి, పాటల పోటీలో మొదటి స్థానం కుంట శ్రీజ పదవ తరగతి, వ్యాసరచనలో ప్రోత్సాహక బహుమతులను అఖిలశ్రీవర్ష గెలుచుకున్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ బృందం రాజు,మూడు మౌలాల్ సదాకర్,అర్జున్, మహేందర్, రవి రాజేంద్ర ప్రసాద్,అమీన్షరిఫ్,రాము, మీన కుమారి మేడమ్,పావని మేడమ్,జగదీష్,యాకూబ్, సురేశ్,రమేష్, అశోక్ పాల్గొన్నారు.

# 11నుంచి రాజస్థాన్ జోధ్ పూర్ లో ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ సమావేశాలు

## -దేశవ్యాప్తంగా 500 మంది ప్రతినిధులకు ఆహ్వానం



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 ( ప్రజాజ్యోతి) :** జర్నలిస్టుల ఉద్యమంలో 75 ఏళ్ళ చరిత్ర కలిగిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్ డబ్ల్యూజే) జాతీయ సమావేశాలు ఈనెల 11,12,13 తేదీలలో రాజస్థాన్ లోని జోధ్ పూర్ లో జరుగుతాయని ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్ తెలిపారు. సూర్య నగరంగా ప్రసిద్ధిగాంచిన జోధ్ పూర్ నగరంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల జాతీయ సమావేశాలకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 500 మంది ప్రతినిధులు హాజరవుతారని వారు మీడియాకు వెల్లడించారు. జోధ్ పూర్ లోని మహేశ్వరి భవన్ (ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షుడు దివంగత డాక్టర్ కె.విక్రమ్ రావు స్మారక హాల్) లో 11వ తేదీన రాజస్థాన్ కళా బృందాల సాంస్కృతిక ప్రదర్శనల స్వాగతంతో ఈ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. ప్రారంభ సమావేశాల్లో పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాల్లో భాగంగా "డిజిటల్ యుగంలో జర్నలిజం-మారుతున్న పరిస్థితులు-సవాళ్ళు"అన్న అంశంతో పాటు, "బ్లాక్ మెయిలింగ్-ఎల్లో జర్నలిజం-తీవ్రమైన ఆందోళన", "జర్నలిస్టుల రక్షణ-మీడియా యాజమాన్యాలు, ప్రభుత్వాల పాత్ర", "జర్నలిస్టుల విశ్వసనీయత-పత్రికల సామాజిక బాధ్యత" తదితర అంశాలపై ప్రముఖ సీనియర్ పాత్రికేయులు ప్రసంగిస్తారని వారు వివరించారు. రెండో రోజు, మూడో రోజు జరిగే ప్రతినిధుల సమావేశాల్లో దేశం నలుమూలల నుంచి వచ్చే ఐఎఫ్ డబ్ల్యూజే ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ, వర్కింగ్ కమిటీ సభ్యులు, జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారని, ఆయా రాష్ట్రాల జర్నలిస్టుల సమస్యలపై నివేదికలు సమర్పిస్తారని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పై సమావేశాల్లో చర్చించడం జరుగుతుందని, ముఖ్యంగా జర్నలిస్టుల రక్షణ చట్టం, సీనియర్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ స్కీం, జర్నలిస్టుల వేజ్ బోర్డు, రద్దయిన రైల్వే రాయితీ పాసుల సమస్య తదితర అంశాల పై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని తెలిపారు. ఈ జాతీయ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవపున్నయ్య లతో పాటు 32 మంది ప్రతినిధులు ఈనెల 9 వ తేదీ రాత్రి బయలుదేరి వెళుతున్నట్లు వారు తెలిపారు.

# జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన ను పరామర్శించిన

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.

**నల్లబెల్లి /సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తు ఆత్మహత్యా యత్నానికి పాల్పడి నర్సంపేట పావని నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నా వాంకుడోతు కల్పన ను మంగళవారం పరామర్శించి ఆమె ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ ని అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఆయన మాట్లాడుతూ కల్పన ఆత్మహత్యా యత్నానికి పాల్పడడానికి కారణం అయిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులను చట్టపరంగా శిక్షించాలి ఇలాంటి సంఘటన మరి ఏ ఉద్యోగికి కూడా జరగకుండా వెంటనే చర్యలు తీసుకొని వారికి శిక్ష పడేలా చూడాలని అన్నారు. కల్పన కి న్యాయం జరగకపోతే భారతీయ జనతా పార్టీ తరుపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్



కట్ల రాంచందర్ రెడ్డి,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్,మండల ప్రధానకార్యదర్శులు ఈర్ల నాగరాజు,గుగులోతు తిరుపతి,ఉపాధ్యక్షులు సింగిరెడ్డి యాదగిరి, మండల నాయకులు వల్లే పర్వాతా లు,ములుక రాజేష్,ఓరుగంటి రాజు,నాగపూరి సాగర్, తిమ్మారం శివ,కంచ రవి,రాపర్తి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం హైస్కూల్లో తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్09:** గణపురం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హైస్కూల్ యందు అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంచు సకిలించు ఆంధ్రుడా సావవెందుకురాలి అంటూ అధిక్షేపించిన ప్రజాకవి ,నవయుగ వైతాళికుడు, పద్మ విభూషణ్ శ్రీ కాళోజి నారాయణరావు గారి జయంతి సెప్టెంబర్ 9 వ తేదీని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాష గొప్పతనాన్ని కవితలు, పద్యాలు ,పాటలు పాడుతూ తేనెలొలుకు తెలుగు తీయదనాన్ని తెలియజేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా చైతన్య కవి శ్రీ కాళోజి నారాయణరావు గారి జయంతిని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని కాళోజి తన గళాన్ని కలం ద్వారా ఎలుగెత్తిన వెలుగు అని, కవిత్వాన్ని ఖడ్గం గా మార్చి నిజాం ప్రభుత్వంపై తిరుగుబాటు చూపించిన మహనీయుడు ప్రజాస్వామ్యం అంటే అమ్మ ఒడి అని ఆర్ద్రత లేని




తడి అని కాపాడవలసిన బాధ్యత మనందరిది అని తెలియజేసిన కాళోజి ఆదర్శాలను,సిద్ధాంతాలను కొనియాడారు. అనంతరం పాఠశాలలో తెలుగు బోధించే ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి , సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్ తెలుగు భాష ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు జయ్యారపు శ్రీనివాస్, గౌతమి, శ్రీలత, కవిత, ఉష తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన కాంగ్రెస్ నేతల సమావేశం




**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లాలో మహిళా కాంగ్రెస్ నేతల సమావేశం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా అధ్యక్షతన డిసిసి కార్యాలయము జనగామ లో డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశానుసారం మంగళవారం రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలంబ సూచన మేరకు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ఆదేశాల మేరకు జనగామ జిల్లా నెలవారి మీటింగ్ ఈ మీటింగుకు జిల్లా ఇన్చార్జ్ మహిళా కాంగ్రెస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అపర్ణ జనరల్ సెక్రెటరీ శ్రీలత రెడ్డి హాజరయ్యారు. బడికి ఇందిరా అపర్ణ మాట్లాడుతూ సమావేశంలో బూతు స్థాయి కమిటీలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి మహిళలకు వివరించాలని, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు అవకాశం వస్తే నిలబడాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. దాదాపు మన రాష్ట్రంలో 10 లక్షల పైగా కొత్త రేషన్ కార్డులు అందజేయడంతో పాటు సన్న బియ్యంతో పేదల కడుపులు నింపుతున్న విషయం మనం చాలా గర్వంగా చెప్పుకోవచ్చని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలిపించే దిశగా మనందరం పనిచేయాలని, మన తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగ వస్తుంది కాబట్టి ప్రతి మహిళ లబ్ధిదారులకు రెండు చీరలు ఉచితంగా సీఎం రేవంతన్న ప్రభుత్వం ఇస్తుందని, 318 కోట్ల ఖర్చుతో దాదాపు 9 కోట్ల మీటర్ల బట్టల తయారీకి అనుమతి ఇచ్చిందని, ప్రతి చీర దాదాపు 800 రూపాయల విలువగల చీర ప్రతి మహిళా సోదరి కట్టుకునే విధంగా తయారు చేయిస్తున్నారని తెలిపారు. చేనేత నేతన్నలకు ఉపాధి కలుగుతుందని ఈ చీరలను సెప్టెంబర్ 15వ తేదీ లోపు పూర్తి చేయాలని మన ప్రభుత్వం 65 లక్షల చీరలకు తయారీ చేయడానికి ఆర్డర్ ఇచ్చిందని అన్నారు. ఈ సమావేశానికి మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజు యాదవ్ హాజరై రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ఎవరైతే పోటీ చేస్తారో వాళ్ళ లిస్టు తయారు చేయవలసిందిగా అదేవిధంగా ఒక గ్రామంలో 5నుండి 6 మహిళా కమిటీ మెంబర్స్ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ కళ్యాణి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మున్ని, సెక్రెటరీ ధనలక్ష్మి, నర్మెట మండల అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, చిల్పూర్ మండల అధ్యక్షురాలు శోభ, జనగాం టౌన్ అధ్యక్షురాలు శ్రీలత, టౌన్ ఉపాధ్యక్షురాలు అండాలు, బూత్ కమిటీ మెంబర్స్ అనిత, ఉపేంద్ర, మంజుల, హేమలత, సువర్ణ, సబిత, అరుణ, భారతి, సరిత, భవాని, అరుణ, కోమలత, అరుణ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరవింద్, తదితరులు మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళోజి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్09:** ప్రజా కవి శ్రీ కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మంగళవారం జడ్పీహెచ్ఎస్ బుద్ధారం పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలనునిర్వహించారు. ఈసందర్భంగాపాఠశాలప్రధానోపాధ్యాయురాల ు ఎ. శ్రీలత మాట్లాడుతూ అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయాన్ని అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించిన వాడే నాకు ఆరాధ్యుడు అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు వేణు, ఉపాధ్యాయులు సిహెచ్ రవి, నాగ భవాని, దయాకర్ రెడ్డి, శ్రీదేవి, కరుణా దేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే ప్రధాన లక్ష్యం

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్.**

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్09: గణపురం మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులనకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంగ్ర చర్లపల్లి చింతల నుండి లద్దబండ వాగు వరకు రూ.130 లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు బీసీ కాలనీ బుద్ధారం నుండి చెంచు కాలనీ మీదుగా రామాంజపూర్ వరకు రూ.400 లక్షల రూపాయలు. గణపురం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నుండి లద్దబండ వాగు వరకు రూ.20 లక్షలు, కోటగుళ్ల నుండి మామిండ్ల పంపు వరకు రూ.50 లక్షలు. కోటగుళ్ల నుండి స్మశాన వాటిక వరకు రూ.250 లక్షలు, చెల్పూర్ గ్రామంలోని పంచాయతీరాజ్ రోడ్డు నుండి చెల్పూర్ మాటు వరకు రూ.100 లక్షలు, పిడబ్ల్యుడి రోడ్డు కుందయ్యపల్లి నుండి చెల్పూర్ వరకు రూ.100 లక్షలు, రవి నగర్ నుండి టేకులపాడు వరకు రూ.100 లక్షలతో రోడ్ల అభివృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు రేపాక రాజేందర్, విడిదినేని అశోక్,సొసైటీ చైర్మన్ కుమార్ యాదవ్,చోటిమియా, మోతపోతుల శివశంకర్ గౌడ్, వడ్లకొండ నారాయణ, బోనాల రాజమొగిలి,సుధాకర్ రెడ్డి,పోశాల మహేష్ గౌడ్, దుర్గయ్య, ఒదాకర్ కార్యకర్తలు,గ్రామస్తులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.



## సింగరేణి జీఎంను మర్యాదపూర్వకంగా కలిసిన

**బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు**

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్ 9: భూపాల్ పల్లి సింగరేణి ఆఫీసులో సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ గణపురం మండలంలో భారీ వర్షాలకు గుంతలు పడ్డ రోడ్లు చెరువు కట్టలు ధ్వంసాము అయినాయి అప్పయ్యపల్లి నగరంపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది అలాగే గణపురం మండలం లో ఇందిరమ్మ ఇళ్లకు ఓసి త్రీ లోని మట్టిని ఇవ్వాలని అడగడం జరిగింది సానుకూలంగా స్పందించిన జీఎం ఇందిరమ్మ ఇళ్ల లిస్టు మాకు పంపిస్తే మేము ఎంక్వయిరీ చేసి మట్టి ఇస్తామని చెప్పారు జిఎం గారికి గణపురం మండల బిజెపి పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బ్లాక్ డేను విజయవంతం చేయాలి

**టీఎస్ సీపీఎస్ఈ యు జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్**

గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్09: బ్లాక్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్ సీపీఎస్ఈ యు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎండి దిల్షాద్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో బ్లాక్ డే విజయవంతం చేయాలని ఎంఈఓ ఊరుకొండ ఉప్పలయ్య ఆధ్వర్యంలో బ్లాక్ డే పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ ఇది ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట యమపాశంగా మారిందని ప్రభుత్వ ఉద్యోగం అంటేనే భద్రతగా భావిస్తారని పెన్షన్ లేని ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులా లేక కాంట్రాక్ట్ ఉద్యోగులా అన్నారు ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. అనంతరం గణపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ అనేది ఉద్యోగ ఉపాధ్యాయులు కొత్తగా కోరుకుంటున్నగొంతమ్మకోరికకాదని గతంలో ఉన్నదే పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు అడగడం న్యాయమైన డిమాండ్ అన్నారు. నేడు మండల కేంద్రంలో భోజన విరామ సమయంలో నిర్వహించబోయే నిరసన కార్యక్రమానికి, ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీలు అగ్రికల్చర్ ఆఫీసర్లు రెవెన్యూ ఉద్యోగులు మండల అభివృద్ధి కార్యాలయ ఉద్యోగులు ప్రజారోగ్య ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పాత పెన్షన్ ఆకాంక్షను తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి చంద్రమౌళి రాజసమ్మయ్య జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల మండలంలో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.188.50 లక్షల మంజూరు



తరిగొప్పుల సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి : తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం నుండి జాల్ బాయ్ తండ వరకు బీటీ రహదారి నిర్మాణానికి రూ.188.50 లక్షలు మంజూరైనాయి. ఈ నిధుల మంజూరుతో స్థానిక ప్రజలకు రాకపోకలు సులభతరమవుతాయని, గ్రామాల అభివృద్ధికి దోహదం అవుతుందని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి సీతక్క కు జిల్లా ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామాల అభివృద్ధి దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు అని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని యాదగిరి తెలిపారు తెలిపారు.

## విద్యార్థులు విద్యతోపాటు కళా, క్రీడా రంగాల్లో రాణించాలి

**ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్**

**రాష్ట్ర స్థాయి కళా ఉత్సవ పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఘన సన్మానం**



గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్09: విద్యార్థులు చదువుతోపాటు కళలు, క్రీడా రంగాల్లోనూ రాణించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేసు సతీష్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన కళా ఉత్సవం 2025-26 పోటీల్లో గణపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి జగదీశ్వర్ క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ బృందం విద్యార్థిని ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ చూపి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు సాధించేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయురాలు కోసరి సరిత, గణిత ఉపాధ్యాయుడు రాంబాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్ కుమార్, కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, హేమలత, దేవేందర్, ముస్తాఖ్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా కాళోజీ జయంతి

**కాళోజీ విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా కలెక్టర్**




హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి): ప్రముఖ కవి, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండ కాళోజీ జంక్షన్ లోని కాళోజీ నారాయణరావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాళోజీ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అక్కడికి వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అదేవిధంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కాళోజీ జయంతి ఉత్సవాన్ని అధికారులు సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వైవి. గణేష్, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్ఓ వైవి గణేష్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జీవితం రచనలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ భాషా సాహిత్యానికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు చాకలి ( చిట్యాల) ఐలమ్మ 40 వ వర్ధంతి కి ఎమ్మెల్యే కు ఆహ్వానం

**ఐలమ్మ మనవడు చిట్యాల శ్వేత సంపత్**



పాలకుర్తి సెప్టెంబర్09/ ప్రజా జ్యోతి / మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దేశమును ఎదిరించి పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 46వ వర్ధంతిని నేడు నిర్వహిస్తున్నట్లు ఐలమ్మ మనవడు చిట్యాల శ్వేత సంపత్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని, టిపిసిసి అధ్యక్షులు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని ఆహ్వానించినట్లు మంగళవారం వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఐలమ్మ కుటుంబ సభ్యులు, ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఐలమ్మ వర్ధంతిని విజయవంతం చేయాలని తెలిపారు.

## బీజేపీ మండల ఉపాధ్యక్షుల నియామకం

**మహాముత్తారం,సెప్టెంబర్ 9. ప్రజాజ్యోతిః** జిల్లా అధ్యక్షులు సంజీవ్ రెడ్డి



మరియు మంథని నియోజకవర్గం ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మహాముత్తారం బీజేపీ మండల ఉపాధ్యక్షులను మంగళవారం ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా లింగమల్ల సడువులి రావు, పసుల శివ,చాట్ల అంజి బాబు,కాల్వపల్లి వెంకటేష్ లను నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో భాద్యతలు అప్పగించిన బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గిరి కత్తుల రాములు కుటుంబాన్ని పరామర్శించిన బి ఆర్ ఎస్ నాయకులు

**రాయపర్తి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతిః** గిరి కత్తుల రాములు కుటుంబాన్ని



మంగళవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం నిరుపేద కుటుంబనికి అండగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టపురం గ్రామంలనిరుపేద కుటుంబనికి చెందిన గిరికత్తుల రాములు అనారోగ్యంతో మరణించగా, వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దహన సంస్కరలకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఎండీ యకూబ్స్థానిక నాయకులు అయిన పార్టీ ముఖ్య నాయకులు కేవిడి యాదగిరి, ముత్యం రవి, వంశీ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో ఎక్స్పోతో ఫోటో గ్రాఫర్లకు నైపుణ్యతలు పెరుగుతాయి

**ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**




**పాలకుర్తి సెప్టెంబరు 09/ ప్రజా జ్యోతి /** ఫోటో ఎక్స్పోతో ఫోటోగ్రాఫర్లకు నైపుణ్యత పెరుగుతాయని హైదరాబాదు లో 19,20,21న నిర్వహించే ఫోటో ఎక్స్పో పోస్టర్ ను మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్క రించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఫోటో ఎక్స్పో లతో ఫోటో గ్రాఫర్లకు నైపుణ్యాలు పెరుగుతాయని, కాలానికి అనుగుణంగా మారుతున్న నైపుణ్యాలను అందిపుచ్చు కొని ఫోటోగ్రాఫర్ గా రాణించా లని తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, నైపుణ్యాలు కలిగిన ఫోటోగ్రాఫర్లకు ఈ రంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ ఎక్స్పోలో పాల్గొని నూతనంగా వస్తున్న ఆవిష్కరణలు తెలుసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, ఉపా ధ్యక్షులు గుడికందుల నరేష్, గౌరవ అధ్యక్షులు ఎడవెల్లి వెంకన్న, ఫోటోగ్రాఫర్లు బొమ్మ గాని ప్రదీప్, వర్ధమాన్ శ్రీనివాస్, రమణ, మామిండ్ల శివ ప్రసాద్, సురేష్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కాలోజీ నారాయణ జయంతి సందర్భంగా వైష్ణవి పాఠశాలలో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవం

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** కాళోజి నారాయణ జయంతి సందర్భంగా వైష్ణవి పాఠశాల యాజమాన్యం తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం శ్రీవిద్య, శ్రీధర్, ఏజీఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సురేంద్రనాథ్, డీన్ సంతోష్ సి, ఇంచార్జ్ సాధన మాట్లాడుతూ కాళోజి శ్రమ వారి త్యాగాన్ని విద్యార్థులకు వివరిస్తూ తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు బోధనా ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు తెలుగు భాషా గొప్పదనాన్ని తెలియజేశారు. అందులో భాగంగా విద్యార్థులందరూ కూడా పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సామెతలు, కథలు తెలంగాణ మాండలిక భాష సంభాషణ, కథలు, జాతీయాలను, కవితలు, పాటలు, నాట్యం ,తెలంగాణ సాంస్కృతిక నృత్యము మొదలైన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. వైష్ణవి ఉన్నత పాఠశాల యాజమాన్యం



విద్యార్థులలో సాంఘిక సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించడంకోసం పాఠశాలలో అనేక రకాలైన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ పిల్లల్లో చైతన్యాన్ని సాంప్రదాయక విలువలను పెంపొందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, యజమాన్య%శీ% పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ రాయపర్తి లో తెలంగాణ ఘనంగా భాషా దినోత్సవ వేడుకలు

**రాయపర్తి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతిః**




వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి మాట్లాడుతూఅందరి గొడవ ను నా గొడవఅన్న ప్రజాకవి, అక్షర ఆయుధం ధరించి నిజాం పాలన పై పోరాడిన ధిక్కార స్వరం సిరా చుక్క తో లక్ష మెదళ్ళను కదిలించిన అక్షర యోధుడుబడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష కోసం ఉద్యమించినతెలంగాణ భాషావేత్త తెలంగాణ వైతాళికుడు. కాళోజీ నారాయణరావు కాళోజీ జయంతి ని తెలంగాణ భాషా దినోత్సవం గా జరుపుకుంటున్నాము. కాళోజీ జయంతి ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాయపర్తి లో కాళోజి జయంతి సందర్భముగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరే కృష్ణమూర్తి ఉపాధ్యాయులు, కాళోజిచిత్రపటానికి మంగళవారం పూల మాలాంకరణ చేసి, నివాళులు అర్పించారు. తెలుగు ఉపాధ్యాయులు కాళోజీ జీవితం, కవిత్వం గురించి సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, గుగులోత్ సునీత ,వీరభద్ర శర్మ, బండి ఉప్పలయ్య ,ప్రవీణ్ రెడ్డి, మారం రోజా రాణి ,ఎస్ గోవర్ధన్, ఎన్ రాధ, పెద్దగోని సురేందర్, కొమ్ము శ్రీనివాస్ పిడి ,దుంపల స్వామి, నరసింహులు ,సంధ్య, వి.ఆర్. చా ర్యులు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనరూ.

## చెరువు లోని నీరు నిల్వకు మత్తడి పునరుద్ధరణ తో గ్రామ రైతుల సంతోషాలు




**పాలకుర్తి సెప్టెంబర్ 09/ ప్రజా జ్యోతి /** మండలంలోని జె. తొర్రురు గ్రామంలో నాలుగేళ్లుగా చెరువులో నీరు నిల్వ లేక రైతులు గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని,గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం తో చెరువు మత్తడి బలహీనప డటంతో నీరు ఆగకపోవడం, చెరువు ఉపయోగం లేదని గ్రామ రైతులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి తెలిపారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి ఇరిగేషన్ శాఖ ఓ, ఎం నిధుల తో రూ.17 లక్షలతో మత్తడి మరమ్మతు పనులు పూర్తి చేయడం జరిగిందని,4%బా% కెనాల్ నుండి నల్లకుంట మీదుగా వచ్చిన వరద నీరు జె. తొర్రురు చెరువులోకి చేరి నీరు నిల్వ కావడంతో. చెరువు మత్తడి పూడికతో నిండినవి ప్రజలు రైతుల ఆనందలతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మంగళవారం ఆహ్వానించారు. చెరువును మత్తడి మరమ్మత్తు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువులు బలపడితేనే గ్రామాల వ్యవసా యం, పశుపోషణలు చక్కగా సాగుతాయని. చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇస్తున్నామని. ప్రజలు సైతం సంరక్షణ లో భాగస్వామ్యం కావాలిని తెలిపారు. ఎమ్మెల్యే తో మార్కెట్ చైర్మన్ లవుడ్యా మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమా రస్వామి, సీనియర్ నాయ కులు ఎర్రబెల్లి రాఘవరావు, రవీందర్ రావు, శ్రీనివాస్, కమ్మగాని నాగయ్య, పన్నీరు వెంకన్న, యకాంతరావు, భాస్కర్, మాదర్, అనుముల మల్లారెడ్డి, పసుల్లాది యాక సోమయ్య, ఐలయ్య, మండల నాయ కులు, గ్రామ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

### జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన ఆత్మహత్యకు కారణమైన

# కాంగ్రెస్ నాయకులను వెంటనే అరెస్టు చేయాలి

### మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి



**నల్లబెల్లి/ సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన ఆత్మహత్యకు కారణమైన కాంగ్రెస్ పార్టీ నాయకులను అధికారులను తక్షణమే శిక్షించాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రభుత్వ కార్యాలయాలను కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా మార్చుకొని అక్రమ పనుల కోసం అధికారులను వేధిస్తున్నారని గిరిజన మహిళ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంటే ఇప్పటివరకు స్పందించని ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నత అధికారులు జూనియర్ అసిస్టెంట్ కల్పన ఆత్మహత్యకు గల కారణాలను తన సూసైడ్ నోట్ లో స్పష్టంగా తెలియజేసినప్పటికీ నిందితుల పైన ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడంతో ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. నిందితులుగా ఉన్న అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులను కాపాడుతున్న అధికారులకు ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదు నల్లబెల్లి తహసిల్దార్ కార్యాలయంలో కిందిస్థాయి ఉద్యోగులను వేధిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వ అధికారులు ఎందుకు భయపడుతున్నారో చెప్పాలి. జూనియర్ అసిస్టెంట్ వాంకుడోతు కల్పన తనకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ప్రమాదం ఉంది అని నన్ను లైంగికంగా వేధిస్తున్నారని ఎమ్మార్వో కి పలుమార్లు చెప్పిన నిర్లక్ష్యం వహించడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులతో రాజీ పడాలని చెప్పడం, ఆమెను మానసికంగా కృంగాదీసిందన్నారు. తోటి ఉద్యోగినికి ప్రమాదం ఉందని తెలిసి నిర్లక్ష్యం వహించిన ఎమ్మార్వో పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. తహసిల్దార్ కార్యాలయంలో డ్యూటీలో ఉండగానే ఆత్మహత్యాయత్నం చేసుకున్నా తోటి ఉద్యోగిని పట్ల ఉన్నతాధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా మైనింగ్, మట్టి మాఫియా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు కొమ్ముకాస్తున్న రెవెన్యూ అధికారుల పైన తక్షణం చర్యలు తీసుకోవాలి. అధికార పార్టీ నాయకుల అరాచకాలను ప్రశ్నించిన వారిపైన అక్రమంగా కేసులు బనాయిస్తున్నారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే మట్టి దందా చేయాలని రెవిన్యూ ధికారులు పోలీసులు అనుమతులు ఇస్తున్నారన్నారు. కల్పన కేసును సుమోటోగా స్వీకరించి నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆమెకు న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన నినాదాలతో తహసిల్దార్ కార్యాలయ ప్రాంతం మారుమోగింది వెంటనే అక్కడికి చేరుకున్న స్థానిక ఎస్సై వి. గోవర్ధన్ నిరసన కార్యక్రమాన్ని విరమించాలని నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని. హామీ ఇవ్వడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కక్కర్ల శ్రీనివాస్ గౌడ్, ఊడుగుల ప్రవీణ్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, మాజీ సర్పంచ్ రాజారాం, అమరేందర్. మాజీ ఎంపీటీసీ లక్ష్మి. క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్తా, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, మామిండ్ల మోహన్ రెడ్డి, లావుడియా తిరుపతి, జాటోత్ తిరుపతి, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బల్ల బిక్షపతి కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం 5 కిలోల నూనె క్యాన్ అందజేసిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు



**రాయపర్తి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలయాపల్లి గ్రామంలోనిరుపేద కుటుంబనికి చెందిన బల్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసి, 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ను సహాయం అందచేసినాఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి . ఈ సహాయం ను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి అనంత ప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షులు దోకుడు దేవేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు గుడి యుగేందర్ రెడ్డి, వశపాక కుమారస్వామి, వశపాక మారయ్య, పార్టీ ముఖ్య నాయకులు వశపాక చిన్న యాకయ్య, దొంతరబోయిన అంజయ్య, రాజయ్య, రామాంజము,రామదాసు, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనగామ మండల మహిళా అధ్యక్షురాలు కాముని జయ శ్రీనివాసుని పరామర్శించిన నాగపురి కిరణ్ కుమార్ గౌడ్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** ఇటీవల కారు ప్రమాదంలో గాయపడిన మండల మహిళా అధ్యక్షురాలు కాముని జయ శ్రీనివాసుని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ మంగళవారం వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త కరుణాకర్ రెడ్డి, జనగామ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గణిపాకం మహేందర్, జనగాం మండల మాజీ అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, చిర్రా హనుమంత రెడ్డి, జయ మల్లేష్ ,సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, గుజ్జుల మధు, బాలనే నరేష్ గౌడ్, లింగాల రాజేందర్ రెడ్డి, కడారి వెంకట్, యాసారపు పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## వర్షపాక కుమారును ఆసుపత్రిలో పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన వశపాక రవికుమార్ అనారోగ్యం దృష్ట్యా బాధపడుతున్నారు. దీంతో విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం వశపాక రవికుమార్ను హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం అడ్మిట్ చేశారు. అంతేకాక వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మద్ది మేడారం ప్రధాన పూజారి దురిశెట్టి సమ్మయ్య మృతి



**నల్లబెల్లి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం మద్ది మేడారం గుడి ప్రధాన పూజారి దిరిశెట్టి సమ్మయ్య మంగళవారం గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూశారు. గుడి పూజారి మరణంతో గుడి పరిసర గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి గ్రామస్తులు భక్తులు పూజారి మరణంతో కన్నీటి పర్యంతమయ్యారు సమ్మయ్య ఆకస్మిక మరణం తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

## బమ్మెర లో తెలంగాణ ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు



**పాలకుర్తి సెప్టెంబర్ 9 / ప్రజా జ్యోతి /** మండలంలోని బమ్మెర గ్రామంలో శ్రీ పోతన సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో తెలంగాణ స్వరం ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోతన సాహిత్య కళావేదిక అధ్యక్ష కార్యదర్శులు మాన్యపు బుజేందర్, దేవసాని ఉపేందర్, దేవస్థాన మాజీ చైర్మన్ డాక్టర్ పెంతోట వెంకటాచారి, తెలంగాణ ఉద్యమకారులు దీపక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాడరాజు యాకయ్య, భాస్కర్, సంఘసేవకులు దేవసాని నరేష్, జున్ను ఉప్పలయ్య లు కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ భాష యాస కొరకు అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన ధీరుడు కాళోజిని,మా భాష యాస తెలంగాణ భాషని వెలిగెత్తి చాటిన కాళోజీ నారాయణరావు ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ విద్యాలయం లో తెలంగాణ తెలుగు భాష దినోత్సవం

**పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు.**






**ఎల్కతుర్తి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలోనీ విజ్ఞాన్ విద్యాలయంలో పాఠశాల వ్యవ స్థాపకులు నడిపల్లి ప్రభాకర్ రావు మాట్లా డుతూ, తెలం గాణ తెలుగు భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ తెలుగు భాషను విజ్ఞాన్ విద్యాలయంలో విద్యార్థులచే ప్రదర్శించారు విద్యార్థులు తెలుగు భాషను సృష్టిస్తూ కాళోజి నారాయణరావు కవిత్వాలను తెలంగాణ మాండలికాన్ని తెలంగాణ అస్తత్వాన్ని అర్థమయ్యే విధంగా ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ పాఠశాల వ్యవస్థాపకులు నడిపెల్లి ప్రభాకర్ రావు, కరస్పాండెంట్ సుధీర్ రావు, షహనాజ్, రాశి, శ్వేత, ఆసిఫా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు అమ్మిన వ్యక్తిపై పీడీ యాక్ట్




**పరకాల, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి):**నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయించిన వ్యక్తిపై వరంగల్ పోలీస్ కమిషనర్ పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నకిలీ విత్తనాలు, పురుగు మందులతో పాటు కాలం తీరిన పురుగు మందులను విక్రయించిన మెహదీపట్నం ప్రాంతానికి చెందిన ముద్దంగుల ఆదిత్య పై వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జారీ చేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను పరకాల ఇన్స్ స్పెక్టర్ క్రాంతి కుమార్ నిందితుడికి పరకాల జైలులో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించారు. పీడీ యాక్ట్ అందుకున్న నిందితుడు మరో ఆరుగురు నిందితులతో కలసి ఒక ముఠా ఏర్పడి, కాలం తీరిన పురుగు మందులను ఫర్టిలైజర్ డీలర్ల నుండి తక్కువ డబ్బుకు కొనుగోలు చేయడం తో పాటు నకిలీ విత్తనాలు, పురుగు మందులను రైతులకు విక్రయిస్తూ పరకాల పోలీసులకు గత జూన్ 6 తారీఖున నిందితుడిని అరెస్ట్ చేశారు. ముఠా నుండి పోలీసులు సుమారు 63లక్షల 622 వేల రూపాయల విలువ గల నకిలీ విత్తనాలు, పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.నిందితుడుపై గతంలోను మట్టెవాడ పోలీస్ స్టేషన్ మూడు కేసులు, పరకాల పోలీస్ ఒక కేసు నమోదు కాబడ్డాయి. ఎవరైనా రైతన్నలను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు, పురుగు మందులను విక్రయిస్తే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## సీతారాములను దర్శించుకున్న వరికెల



**పరకాల, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రైతు రక్షక సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో అపర భద్రాద్రి గా పేరు గాంచిన ఇల్లంద కుంట సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పరికెల కిషన్ రావు దర్శించుకున్నారు. రాష్ట్రంలోని రైతులందరు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు శాలువా తో సత్కరించి స్వామివారి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో నాగుర్ల సంతోష్, లోనే సతీష్, చిన్న వీరన్న, హింగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి సేవలు చిరస్మరణీయం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపర్చిన ప్రజాకవి, సామాజిక ఉద్యమకారుడు కాళోజీ నారాయణరావు అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్న లోమ్ తో కలిసి కలెక్టర్ హాజరై కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదుతో గౌరవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించి అధికారికంగా కాళోజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ భావితరాలకు ఆయన స్ఫూర్తిని అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు





**పరకాల, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజా కవి స్వతంత్ర సమరయోధుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను మంగళవారం పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి కాళోజి తెలంగాణకు చేసిన సేవలను కొనియాడు. **ఎస్ఆర్ స్కూల్లో క్విజ్ పోటీలు:**పరకాల మున్సిపల్ ప్రాంతాల్లో అభివృద్ధి వందరోజుల కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎస్సార్ పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ అలవర్చుకొని పర్యావరణహిత తెలంగాణగా మార్చడం విద్యార్థుల బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు విజయ శ్రీ, వైస్ ప్రిన్సిపాల్ రతన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **పబ్లిక్ టాయిలెట్ పరిశీలన:**పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా కమిషనర్ పట్టణంలోని పలు కాలనీలలో పరిశీలించి పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణపై తనిఖీలు నిర్వహించి పరిశుద్ధ కార్మికులకు తగు సూచనలు చేశారు.

## అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

**-విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపడాలి- హాస్టల్ లో సదుపాయాలు బాగుండాలి**

**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి):** విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు మరింత మెరుగుపరిచే విధంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ లష్కర్ బజార్ లోని అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఐదు, ఆరు, ఏడు తరగతులను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించేందుకు తెలుగు ఆంగ్లం గణిత పాఠ్యాంశాలను విద్యార్థులతో కలెక్టర్ చదివించారు. ఈ నెలలో నిర్వహించనున్న మిడ్లైన్ టెస్ట్ కు ఏవిధంగా సన్నద్ధమవుతున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కిచెన్ ను పరిశీలించి భోజనం ఎలా ఉంటుంది, మెనూ ప్రకారం అందిస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. డార్మెట్రీ ని కూడా పరిశీలించారు. వాటర్ సమస్య ఉండగా దాని గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్లో సదుపాయాలు బాగా ఉండాలని సూచించారు. తప్పనిసరిగా మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, హనుమకొండ ఎంఈవో నెహ్రూ, తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ధర్నా రాస్తారోకో కార్యక్రమం.. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్

- దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.-ఐబిటీని పక్క జిల్లాకు పంపడమా
- ఎల్కతుర్తి సర్కిల్ లో -లైట్లు లేకుండా చిమ్మ చీకట్లేనా -ప్రజలను రవాణాకు ఇబ్బంది గురిచేయడమా ?
-బిజెపి మండల అధ్యక్షులు మన్మర్తి శ్రీకాంత్ యాదవ్



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం కేంద్రంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 06 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలమైందని మండల కేంద్రంలో మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ముఖం చాటిస్తున్న కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక భారతదేశ ప్రధానమంత్రి దిష్టిబొమ్మను దహనం చేయడం మీయొక్క అక్కసుకు నిదర్శనం.భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ వారసుడైనందుకు మీరు దిష్టిబొమ్మ దహనం చేసింద్రు ఇటలీ వారసుడు కానందుకు దిష్టిబొమ్మను దహనం చేసిల్ల.మీరు చేసిన పనికి యావత్తు భారతదేశాన్ని అవమానించినట్టు ప్రపంచంలో ఏక్కడికి వెళ్లిన విశ్వ గురువు అని పేరు తెచ్చుకున్న మన భారత ప్రధాన మంత్రిగారి దిష్టిబొమ్మ దహనం చేయడం అంటే భారతదేశ పరువును కూడా మీరు దహనం చేసినట్టు. ఇవాళ ఇంత నిచనికి దిగజారిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం ప్రజలు చెబుతారు.అధికారంలో ఉన్న మీరు ఎల్కతుర్తి మండలం లో మీరు చేసిన అభివృద్ధి ఏంది ఐబిటీని పక్క జిల్లాకు పంపడమా ?కూడా చేసిన అభివృద్ధిని మీరు చేసిన అభివృద్ధిగా చూపెట్టుకొని ఇప్పటివరకు లైట్లు వెలగకుండా చిమ్మ చీకట్లో ప్రజలను రవాణాకు ఇబ్బంది గురిచేయడమా ?ఆరు గ్యారంటీలు ఇచ్చి ఇప్పటికి రెండు సంవత్సరాలు దగ్గరకు వచ్చినప్పటికీ మీరు నెరవేర్చిన హామీలు ఏవి ?రైతుబంధు ఎక్కడ ఎంతమందికి వచ్చినవి రైతుబంధు రుణమాఫీ ఎంత మందికి అయింది వడ్లకు మద్దతు ధర 500 రూపాయలు ఏక్కడ పోయింది ఆత్మీయ భరోసా గృహలక్ష్మి 2500 ఏవియూరియా లేని సమస్యను మీరు సమస్యగా చూపెట్టే ఏకైక సమస్య యూరియా అని చెప్పే మీరు హన్మకొండ జిల్లాలోనే అత్యధికంగా యూరియా దిగుమతి చేయబడిన మండలం అని ఎల్కతుర్తి మండలం ఇప్పటికే దాదాపు 14 మెట్రిక్ టన్నుల యూరియా మనం పంచడం జరిగింది పోయిన వర్షాకాలం పంటతో పోల్చుకుంటే ఈసారి వర్షాకాలం పంటలకు యూరియా ఎక్కువ అందించినాము. అయినా కూడా సమస్య ఎక్కడ ఏర్పడుతుంది.ప్రతి రైతుకు యూరియా అందుబాటులో ఉంది అందుతుంది కొంతమంది దళారులే కావచ్చు రైతులు కాకపోయినా కూడా బ్లాక్ మూల మార్కెట్లో అమ్ముకోవడం కోసం బస్తాలు తీసుకుపోయిన వాళ్ళ వల్లే కావచ్చు కొన్ని అవకతవకల వల్ల సమస్య ఏర్పడింది అంతే తప్ప కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే వాటాలో ఎప్పుడు కూడా తగ్గలేదు మీరు ఇచ్చే నివేదిక కరెక్టు ఉంటే ఇవాళ సమస్య రాకపోతుండే కదా మీరు నివేదిక ఇవ్వడములో విఫలమై కేంద్ర ప్రభుత్వాన్ని నిందిస్తే ఎలారాష్ట్రంలో అన్ని జిల్లాలకి వారి వారి యొక్క ఎమ్మెల్యేలు కావచ్చు వారి వారి యొక్క అధికార ప్రభుత్వ రాజకీయ నాయకులు కావచ్చు అన్ని జిల్లాల్లో వాళ్లకు అందే మోతాదుకన్న ఎక్కువ మోతాదులో తీసుకున్నారు మరి మన మండలానికి మన జిల్లాకు ఒక మంత్రి ఉన్నారు కదా మన నియోజకవర్గానికి ఎందుకు తీసుకురాలేకపోయారు. మనకు వచ్చే యూరియా ఎందుకు తక్కువ వస్తుంది ఎవరి నిర్లక్ష్యం వల్ల తక్కువ వస్తుంది ఎవరు పట్టించుకుంటలేరు కేంద్ర ప్రభుత్వమా రాష్ట్ర ప్రభుత్వమా అసలు హుస్నాబాద్ ఎల్కతుర్తి మండలాన్ని పట్టించుకునే టైం లేదు ఆ టైం లేక భారతదేశ ప్రధానమంత్రిగా దిష్టిబొమ్మ దహన చేయడం మీ యొక్క పైశాచిక ఆనందానికి నిదర్శనం.వ్యవసాయ అధికారుల రిపోర్ట్ చూడండి ఒకసారి అన్ని జిల్లాల్లో యూరియా ఎంత అంది మన జిల్లాకు యూరి ఎంత అందింది మన మండలానికి యూరియా ఎంత మీరు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన యూరియాని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే యూరియాని మన మండలానికి తేవడంలో విఫలమయరు మీరు విఫలమై కేంద్రాన్ని తప్పుపడితే ఎలాఅభివృద్ధి అంటే కేంద్ర ప్రభుత్వం చేస్తుంది.ఇప్పటివరకు కూడా ప్రతి గ్రామపంచాయతీలో నిదులు ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం అన్న గరీబ్ యోజనా కింద సన్నబియమిస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఆవాస యోజన కింద ఇళ్లకు డబ్బులు మీతో పాటు వాటా ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం సోలార్ సబ్సిడీ ఇచ్చి సోలార్ చేస్తున్నది కేంద్ర ప్రభుత్వం రైతులకు కిసాన్ సంబంధించిన డబ్బులు ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వం ఇలా చెప్పుకుంటూ పోతే కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి తప్ప రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధి చేసింది ఎక్కడుందో ఒకసారి నా ప్రశ్నకు సమాధానం చెప్పండి.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధిని గుర్తుంచుకోండి రాబోయే కాలంలో మీకు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు మీరు వేసే ఈ దొంగ నాటకాలకు ఈ దొంగ సభలకు మూకుమ్మడిగా శాశ్వతమైన ముగింపు ఇవ్వడానికి ప్రజలు త్వరలోనే ఎన్నికలలో గుణపాఠం నేర్పుతారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, జనగాని కిష్టయ్య, ముష్కే వెంకటేష్ యాదవ్,ఆడెపు శ్రీ వర్ధన్, చిదురాల వెంకటేష్, పల్లెపాటి మధుకర్, నాంపల్లి అశోక్ ,పెరుగు మధు, కోడెం రమేష్, పుట్ట కనకయ్య,ఠాకూర్ సామ్సంగ్, మాజీ సర్పంచులు సామల సురేష్ రెడ్డి,చల్ల రవీందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మంతుర్తి సమ్మయ్య,పోలు కోటేశ్వర్,ఎర్రగోళ్ల రాజు, కనుకుంట్ల రమణ చారి,రాజేందర్, తోట మల్లయ్య, ఉడుత నాగరాజు, సింగర బోయిన రాజు,సల్వాల కిరణ్, దేవులపల్లి కృష్ణంరాజు,చిర్ర శ్రీనివాస్,ఉడుత సూర్యనారాయణ, లక్ష్మణ్ రెడ్డి, చదిరం రాకేష్,అంబిరి శ్రీనివాస్, ఎడ్ల రగోతంరెడ్డి, మద్దే బోయిన అనిల్, బచ్చు శ్రీకాంత్, సిహెచ్ రంజిత్, పోలు శివసేన, నాంపల్లి కమల్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి కాళోజీ రచనలు సామాజిక చైతన్యాలు

**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి):** తెలంగాణ ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రం లోని కాళోజీ కళాక్షేత్రం ప్రాంగణంలో ఉన్న కాళోజీ విగ్రహానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తోట పవన్, డివిజన్ అధ్యక్షులు వల్లెపు రమేష్, ఐంక సంపత్ తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "ప్రజాకవి కాళోజీ రచనలు సామాజిక చైతన్యానికి దారితీశాయి. ఆయన సంకల్పం, సమాజ సేవ, సామాజిక బాధ్యతలు ప్రతి ఒక్కరికి ఆదర్శం. కాళోజీ ఆలోచనలు నేటి యువతలో విజ్ఞానం, సామరస్య భావన, ప్రజాస్వామ్య విలువలను పెంపొందించేందుకు మార్గదర్శకాలు కావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి. రవీందర్, పి. రమేష్, రాజు, శ్రీనివాస్, సంజయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక చైతన్యానికి నాంది పలికిన కాళోజీ ఎంపిడిఓ సిహెచ్. రవి



**హసన్ పర్తి, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర మహాకవి, ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలు హసన్ పర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్. రవి, మండల పంచాయతీ అధికారి కే. కరుణాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూ కాళోజీ జీవితమంతా తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాడారని, వారి రచనలు సామాజిక చైతన్యానికి నాంది పలికారని గుర్తుచేశారు. ఆయన కవిత్వం నేటికీ ప్రజల్లో ఆలోచనలకు ప్రేరణనిస్తుందని, ఆయన ఆలోచనలను యువతరం అనుసరించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.కాళోజీ సాహిత్య కృషి, సమాజ సేవను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, స్థానికులు పాల్గొని కాళోజీకి నివాళులు అర్పించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఏఎస్ఐ కుమారస్వామి**




**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అపరిచిత వ్యక్తులు పంపించిన లింకులను ఓపెన్ చేయవద్దని ఏఎస్ఐ కుమారస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్బిఐ సహకారంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక అవగాహన, మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని విడ్స్ కౌన్సిలర్ మారపల్లి క్రాంతి కుమార్ అధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా ఏఎస్ఐ పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరికి ఆర్థిక క్రమశిక్షణ ఎంత అవసరమో అదేవిధంగా సైబర్ నేరాల పట్ల ముందు జాగ్రత్త మరియు అవగాహన అంతే ముఖ్యమని అన్నారు. ప్రస్తుత సమాజంలో రోజురోజుకు ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాల కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, దీనికి కారణం అవగాహన లోపమే అని అన్నారు.మనం ఎంత జాగ్రత్తగా ఉన్నా సైబర్ నెరగాళ్లు మీరు బహుమతులు గెలుచుకున్నారు లోన్ యాప్స్ క్లిక్ చేయమని మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు.కాబట్టి అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసినప్పుడు మన బ్యాంకు వివరాలు వారికి తెలపకుండా ఓటీపీలు చెప్పకుండా, తెలియని లింకులు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరు మత్తు పానీయాలకు దూరంగా ఉండి నిషేధిత ప్యాకెట్లను నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడి సమాజంలో మార్పు తీసుకురావాలని కోరారు. అదేవిధంగా ఎస్బిఐ బ్యాంకు ద్వారా ఆరోగ్య భీమా మరియు ప్రమాద బీమా లను తీసుకొని మనకు మన కుటుంబాలకు రక్షణగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విడ్స్ కౌన్సిలర్ మారేపల్లి విజయకుమార్, ప్రజ్వల్ సంస్థ ఎండి గౌస్, భానుమతి, కల్పన, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పేకాటరాయులు అరెస్ట్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):**నమ్మదగిన సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వారిపై ముల్కనూర్ ఎస్సై రాజు దాడి చేసి పలువురు అరెస్టు చేసినట్లు అయితే తెలిపారుగట్టు నర్సింగపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ , సిబ్బంది మధ్యాహ్నం సమయ నర్సింగాపూర్ గ్రామ శివారులోకి వెళ్లేసరికి పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని అక్కడున్న డబ్బులను 2000 రూపాయలు వారి వద్ద నుండి రికవరీ చేసినట్లు ఎస్సై తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# ప్రజాకవి కాళోజీ జయంతి ఉత్సవాలు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):**ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని ఆత్మకూరు మండల వ్యాప్తంగా ఘనంగా జరువుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏడాది ఆయన జయంతిని "తెలంగాణ భాషా దినోత్సవం" గా నిర్వహిస్తోంది. ఆత్మకూరు మండలం పెద్దాపూర్ మహాత్మా జ్యోతి భా పూలె పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ.. కాళోజీ కేవలం కవి మాత్రమే కాకుండా, స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక ఉద్యమకారుడని, ఆయన రచనలు తెలంగాణ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కాళోజీ స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకమని వారు అన్నారు. అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని తన కలంతో తెలంగాణ రాష్ట్ర భాషకు ఒక ప్రాముఖ్యతను సంపాదించిపెట్టాడు అని ప్రిన్సిపాల్ దామెర అనిత విద్యార్థులకు తెలియజేశారు. ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సత్కరించారు. తెలుగు ఉపాధ్యాయురాలు సుహాసిని మాట్లాడుతూ.. కాళోజీ ఒక గొప్ప ప్రజా కవి, పద్మ విభూషణ్ గ్రహీత, తెలంగాణ వైతాళికుడు. పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది, అన్యభాష నేర్చి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావవెందుకురా అంటూ తన కలానికి పదును పెట్టి తెలుగు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడు. తను నిజాములకు వ్యతిరేకంగా ఎన్నో రచనలు చేశారు. తన జీవితాంతం ప్రత్యేక తెలంగాణ కోసం దారబోసాడు అని పలు విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మహిళా చైతన్య మే సమాజ మార్పుకు నాంది

**ఆత్మకూరు, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):**మహిళా చైతన్యమే సమాజ మార్పుకు నాంది అని సర్వోదయ సంస్థ కోఆర్డినేటర్ చాపర్తి రవీందర్ తెలిపారు. మంగళవారం ఉదయం గూడెప్పాడ్ గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల కు మహిళా రక్షణ చట్టాలు మరియు సహాయ వ్యవస్థలపై ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. ముప్పై సంవత్సరాల నుండి సర్వోదయ సంస్థ మహిళా సాధికారత కోసం కృషి చేస్తుందని మహిళలు హక్కులు అవకాశలను వినియోగించుకొని అభివృద్ధిని సాదించాలన్నారు. సీసీ అరుణ మాట్లాడుతూ.. అన్ని రంగాలలో మహిళలే ముందున్నామని, కుటుంబ నిర్వహణ పిల్లల పెంపకంమే కాక ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఆడపిల్లలు విద్య, ఉద్యోగం ద్వారా వారి భవిష్యత్ కు మార్గం చూపాలని అన్నారు. సఖి కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఒకే సెంటర్ లో బాధిత మహిళ లకు సమస్య ల నుండి ఉపశమనం దొరుకు తుందన్నారు. సమష్యలు ఉన్న మహిళలు 181 కు కాల్ చేయాలని చూసించారు. ఈ కార్యక్రమం లో కేస్ వర్కర్ భారతి, ఏయన్ఎం ఉమా, సిఏ లు సాగర్, వనజ, ఏడబ్ల్యూటీ సునీత, మహిళా సంఘాల ప్రతి నిధులు పాల్గొన్నారు.



# పురుగు మందు పిచికారిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :** పురుగు మందులు పిచికారిలో తప్పనిసరిగా వ్యక్తిగత రక్షణ కవచలను ధరించాలని ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సి ఈ ఓ పెద్దపల్లి రామ్మూర్తి అన్నారు, మంగళవారం రోజున ప్రగతిసింగారం గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం కార్యాలయంలో పి యు మేనేజర్ గుడిమల్ల మానస చౌదరి ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజ్వల్ రైతుత్పత్తిదారుల సంఘం సి ఈ ఓ పెద్దపల్లి రామ్మూర్తి పాల్గొని మాట్లాడారు. రైతులందరూ వివిధ పంటల పై అనేక రకమైనటువంటి పురుగుమందుల పిచికారిలో చేయడం వల్ల శరీర అవశేషాలలో విష ప్రభావాలు లోనై అనారోగ్యానికి తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. వీరిని దృష్టిలో పెట్టుకొని బి సి ఐ హెచ్ఎం ప్రాజెక్ట్ లో భాగంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల సంఘం వ్యవసాయ సాగులో వ్యవసాయ కూలీలకు పిచికారి చేయునప్పుడు ఈ పి.పి.ఈ.కిట్లను వినియోగించుకొని పంటలపై పిచికారి చేయాలని సూచించారు. ఈ పి పి ఈ ల ఉపయోగం గురించి వివరిస్తూ విష ప్రభావాలను శరీరం పైన సూక్ష్మ రంధ్రాల ద్వారా ప్రవేశించకుండా ఈ పి పి ఈ కిట్లు ఎంతో గాను దోహదపడతాయని అన్నారు, రైతులు వ్యవసాయ కూలీలు తప్పనిసరిగా ఈ పి పి ఇ లను ధరించి పిచికారి చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రజ్వల్ రైతు సంఘం ఆధ్వర్యంలో అమలు చేస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో భాగంగా వ్యవసాయ రైతు కూలీలకు ఈ పీపీ ఈ కిట్లు అందించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా ప్రాజెక్ట్ మేనేజర్ ఇన్నారెడ్డి మాట్లాడుతూ ఈ ప్రజ్వల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ప్రాజెక్టు కార్యక్రమాలలో వ్యవసాయ కూలీలు రైతులు బి సి ఐ నియమ నిబంధనలకు లోబడి పని పనిచేస్తూ రసాయనక ఎరువులను ప్రత్యమ్నాయ ఎరువులు వర్మి కంపోస్ట్, సిటీ కంపోస్టులను సంఘం నుంచి కూడా అందించడం జరుగుతుందని ఈ ఎరువులను వినియోగించుకొని రైతులందరూ నాణ్యమైన పత్తిని సాధించాలని నేరుగా మధ్య దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తిని అమ్మకాలు జరగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఎం. ఐ .ఎస్ ఆఫీసర్ అక్కల రమేష్ టెక్నికల్ ఆఫీసర్ ఎండి సాదిక్ పాషా పాలకవర్గ సభ్యులు కర్ర ఆదిరెడ్డి ,రజిత, గోపాల్ .మరియు వివిధ గ్రామాల లీడ్ ఫార్మర్స్ మరియు వ్యవసాయ కూలీలు మరియు సిబ్బంది గౌస్, సునీల్ ప్రశాంత్, తిరుపతి, భానుమతి, అనిప తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ రాజీనామా చెయ్యాలని డిమాండ్

**భీమదేవరపల్లి సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా రైతంగానికి ఇవ్వడం లేదని బదనం చేస్తూ పబ్బం గడుపుతున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రైతాంగానికి 10 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని సిఫారస్ చేస్తే కేంద్ర ప్రభుత్వం 11 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఇవ్వడం జరిగింది. లక్ష మెట్రిక్ టన్నుల యూరియాను ఇస్తే కూడా కేంద్ర ప్రభుత్వాన్ని బదునాం చేస్తున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి లేదు. భీమదేవరపల్లి మండలంలో 10 ఎకరాల ఆసాములు యూరియా కోసం ఎక్కడ చెప్పులతో బుక్కులతో లైన్ కట్టిన ఆసాములు భీమదేవరపల్లి మండల ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాం. యూరియా బస్తాలు మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇండ్లలో మరిగిపోతున్నాయి. ఇలా అబద్ధాలు ఆడుతూ పబ్బం గడపడం మానుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు అని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దుర్గా సింగ్,చిదురాల రమేష్. ఊసకోయిల కిషన్, గుండెల్లి సదానందం,బొజ్జపురి పృథ్వీరాజ్, కంకల సదానందం, నిశాంత్, ముద్దసాని వీరన్న, దొంగల రాణా ప్రతాప్, గద్ద రాజేందర్, సింగం రాజేందర్, బైకన్ అఖిల్, అలుగు భాస్కర్, చొప్పరి నవీన్, బోడ రమేష్, ఉదయ్, గుంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# 'డిస్నీల్యాండ్' లో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

## తెలంగాణ మాండలిక భాషా దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ హై స్కూల్ లో కాళోజి నారాయణరావు 111వ జయంతి సందర్భంగా తెలంగాణ మాండలిక భాషా దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ముఖ్య సలహాదారులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, కరస్పాండెంట్ బాలుగు శోభారాణి, డైరెక్టర్లు దయ్యాల రాకేష్ భాను, దినేష్ చందర్ కాళోజి చిత్రపటానికి పూలమాల సమర్పించి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. తెలంగాణ మాండలిక భాష ఎంతో ప్రాశస్త్యమైనదని నిజాం రాజు పరిపాలన పుణ్యమా అని మన తెలంగాణ భాష ఎంతో నిరాదరణకు గురి అయిందని మన యాస, మన భాషలోనే తెలంగాణ ప్రజల జీవితం ఉందని మనం పడ్డ గోసను కాళోజీ తన గోసగా "నా గొడవ" అనే పుస్తకంలో రాసాడని, ముఖ్యంగా విద్యార్థులు మన మాతృభాషను కన్న తల్లిని ఎప్పటికీ మరువకూడదని, మన తెలుగు భాషను గౌరవిస్తూనే పర భాషలపై పట్టు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, తిరుమలేష్, సారంగపాణి, భవాని, స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ నిర్మూలించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్‌బి



**భీమదేవులపల్లి,సెప్టెంబర్09(ప్రజాజ్యోతి):** భారతదేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలో డ్రగ్స్ రోజురోజుకు విచ్చలవిడిగా అమ్ముతూ ,అక్రమ రవాణా చేస్తూ దొరికిపోవడం జరుగుతుంది.గంజా.యి డ్రగ్స్ వాడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది చిన్నపిల్లల నుండి డిగ్రీ పీజీ చేసే విద్యార్థులే కాకుండా ప్రజలు సామాన్య మానవులు కూడా కూలి పని చేసుకునే ప్రజలు గంజాయి డ్రగ్స్ వీటికి మద్యానికన్నా కొంత డబ్బు తక్కువ ఉండడంవల్ల డ్రగ్స్ గంజాయి వైపు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు సిగరెట్ల లో వాడుకోవడం జరుగుతుంది. గంజాయి పట్టణాల నుండి పల్లెలకు %ఝుతీఝునెబ% ప్రాకి ఇక్కడ ఉన్న పిల్లలు విద్యార్థులు, విద్యార్థినీలు యువకులు, కార్మికులు,కర్షకులు,ఉద్యోగులు,సినీతారలు, ఉన్నత విద్యలు అభ్యసించిన వారు సైతం , చదివే విద్యార్థులు వీటికి బానిసై వారి యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ అమ్మేవారు, తయారు చేసేవారు డ్రగ్స్ మాఫియా కోట్ల రూపాలు సంపాదించుకుంటే గంజాయి తాగిన మన పిల్లలు జైళ్లపాలై శారీరకంగా, మానసికంగా ఇబ్బందులకు గురై బైకుల పైన గంజాయి తాగిన వ్యక్తులు బైక్ల పైన కార్ల పైన ఆ మత్తులో డ్రైవింగ్ చేస్తూ అనేకమంది చనిపోవడం జరుగుతుంది అంతేకాకుండా గొడవలు, హత్యలు, అత్యాచారాలు ,మానభంగాలు చేస్తున్నారు ప్రభుత్వాలు డ్రగ్స్ ను కట్టడి చేయడంలో ఎందుకు ఇంత విఫల, డ్రగ్స్ వల్ల మతిస్థిమితం కోల్పోయి చనిపోతున్న పిల్లల తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోతున్న ప్రభుత్వాలు పాఠశాలల నుండి ప్రభుత్వ కాలేజీలు ప్రైవేట్ కాలేజీలు ఇంజనీరింగ్ కాలేజీలు మెడికల్ కాలేజీలలో కాలేజీ యజమాన్యాలపై అవగాహన సదస్సు కల్పించి గంజాయి వంటి మత్తు పదార్థాలు కళాశాలలోకి రాకుండా ఉండాలని ప్రభుత్వం అవగాహన కల్పించాలని,ఒకవేళ కనుక గంజాయి డ్రగ్స్ కు బానిసైన విద్యార్థులు మీ కళాశాలలో ఉంటే మీ కళాశాలకు పర్మిషన్ రద్దు చేస్తామని కళాశాలలకు నోటీసులు ఇవ్వాలి రోజురోజుకు గ్రామీణ ప్రాంతాలలో పండుగలకు పెళ్లిళ్లకు ఫంక్షలకు ఏది జరిగినా విద్యార్థులు ఒక ముఠాగా తయారై డ్రగ్స్ ను సేవిస్తున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల్లో పట్టణాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలియజేయాలి కళాశాలలో కూడా అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మీ యొక్క చదువుకు తల్లిదండ్రులు ఎంతో కష్టపడి మీరు ఉన్నత చదువులు చదవాలని ఆశతో ఉన్నత స్థాయిలో మా కొడుకు మా కూతురు ఉండాలని రాత్రింబవాళ్లు కష్టపడుతూ మీ చదువులకు డబ్బులు పంపిస్తున్నారు కావున దయచేసి తయారు చేసేవాడు అమ్మేవాడు కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నాడు మనం మాత్రం మన పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా చూసుకునే బాధ్యత మన పైన ఉంది ఉదయం కళాశాలలకు పోయి సాయంత్రం ఇంటికి వచ్చిన తర్వాత అతని యొక్క ఆవ భావాలు ఎలా ఉన్నాయి మంచి చెడులు తెలుసుకునే బాధ్యత మన పైన ఉంది కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆరోగ్య క్షేమాలు బాగుండాలంటే డ్రగ్స్ గంజాయి కల్తీ ప్లాస్టిక్ నిషేధించే విధంగా ప్రభుత్వాలు కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

# ఇందిరమ్మ లబ్ధిదారుల పరేషాన్

- ఇళ్ల నిర్మాణాలతో అమాంతం పెరిగిన రేట్లు - ట్రాక్టర్ ఇటుక రూ.12 నుంచి రూ.19 వేలకు
- ఇసుక ట్రాక్టర్‌కు రూ. 2 వేలు పెంపు - ఉచిత కూపన్లు ఉత్తుత్తివే
- కంపెనీల పోటీ, డిమాండ్ లేక తగ్గిన సిమెంటు, ఐరన్ రేట్లు

**వరంగల్, సెప్టెంబరు9 :** పేదలకు సొంత గూడు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించే ముడి సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. వ్యాపారులు ఇష్టారాజ్యంగా రేట్లు పెంచి అమ్ముకుంటూ లబ్ధిదారులను దోచుకుంటున్నారు. వస్తువు ధర పెరగాలంటే ఆ వస్తువు తయారీకి ఉపయోగించే ముడిసరుకుల ధరలు, ఇతర ఉత్పత్తి వ్యయం అధికమవ్వాలి. ఎలాంటి ఉత్పత్తి వ్యయం పెరగకుండా కేవలం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి ఉన్న డిమాండ్‌ను ఆసరా చేసుకొని ధరలు అమాంతం పెంచేశారు. ఈ ధరలను నియంత్రించాల్సిన యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి లక్ష్యానికి పెరిగిన రేట్లు తూట్లు పెడుతున్నాయి. ఇందిరమ్మ పథకంలో ఇచ్చే రూ.5లక్షల ఆర్థిక సహాయంలో కేవలం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటీరియల్‌లో సగం వరకే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పథకంలో ఇల్లు మంజూరైందనే సంతోషంతో లబ్ధిదారులు నిర్మాణం ప్రారంభిస్తే ఇల్లు పూర్తయ్యే సరికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల అప్పు మిగిలే ప్రమాదం ఎదురవుతుందని వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. మహబూబాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో 9500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 8100 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు.

**ఒకేసారి పెంచిన ఇటుక, ఇసుక రేట్లు**

ఇంటి నిర్మాణ ముడి సరుకుల్లో అత్యధికంగా ఇటుక, ఇసుక ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం సూచించిన సిమెంటు ఇటుకలు కాకుండా శాశ్వత నిర్మాణం మన్నికగా ఉండాలనే ఉద్దేశంతో అనేకమంది లబ్ధిదారులు మట్టి ఇటుకలనే వాడుతున్నారు. ఇదే అదునుగా భావించిన ఇటుక తయారీదారులు అమాంతం ధరలను పెంచేశారు. 2వేల ఇటుకలతో కూడిన ఒక ట్రాక్టర్ రూ.12,500 ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం ప్రారంభమైన కొద్ది వారాల్లోనే రూ.18వేల నుంచి రూ.20వేల వరకు పెంచేసారు. ఇష్టం ఉంటే తీసుకెళ్లండి? లేదా! ఇంకొద్దిరోజులైతే ఈ ఇటుక కూడా దొరకదంటూ స్పష్టం చేస్తున్నారు. దీంతో గత్యంతరం లేక లబ్ధిదారులు ఆ భారాన్ని మోయాల్సి వస్తోంది. ఇక స్థానికంగా లభించే ఇసుకను లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తున్నప్పటికీ అది నామ్‌కే వాస్తేగా మారింది. జిల్లాలో ఆకేరు, మున్నేరు వాగులు ఉన్న మండలాల్లోనే ఇసుక అందుబాటులో ఉంది. మిగిలిన మండలాలకు ట్రాన్స్‌పోర్ట్ అధికమవుతుండడంతో ఇసుక వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. లబ్ధిదారుల నుంచి కూపన్లను తీసుకొని స్థానికంగా లభించే ఇసుకను పోస్తున్నారు. ట్రాక్టర్ ఇసుకకు రూ.4 వేలు ఉండగా ప్రస్తుతం రూ. 6500 అయింది. మరికొన్ని చోట్ల రూ.8 వేల వరకు తీసుకుంటున్నట్లు బాధితులు వాపోతున్నారు. అది కూడా నాసీరకంగా ఉంటోందని పలువురు లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. ఇక గోదావరి ఇసుకను లారీల్లో తీసుకువచ్చి ట్రాక్టర్ల ద్వారా అనధికారికంగా విక్రయాలు కూడా కొనసాగుతున్నాయి. ఇందిరమ్మ పథకం ప్రారంభం కాక ముందు గోదావరి ఇసుక ఒక ట్రాక్టర్‌కు రూ.6 వేల ఉండగా తాజాగారూ.9 వేలకు పెంచి అమ్ముతున్నారు. ఇక బేసిమెంట్ రాయి ఒక్కటి రూ.5 నుంచి రూ7లు ఉండగా తాజాగా రూ.16 నుంచి రూ.20ల వరకు పెరగడం గమనార్హం. భవన నిర్మాణ కార్మికులకు కూలీ రేట్లు మాత్రం స్వల్పంగా పెరిగాయి. రోజుకు రూ.1వెయ్యి తీసుకునే మేస్త్రీకి రూ.1200 ఇస్తున్నారు. ఇళ్ల నిర్మాణంలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరుగుతుండగా.. ఇందుకు భిన్నంగా ఐరన్, సిమెంటు ధరలు తగ్గుతున్నాయి.

# ఇష్టారీతిన బీటీ రోడ్డు పనులు


## ఎమ్మెల్యే అండతో కాంట్రాక్టర్ ను బెదిరిస్తున్న వైనం,



**శాయంపేట సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి :** మండలంలోని మైలారం గ్రామం పెద్ద చెరువు కట్ట హుస్సేన్ పల్లి నుంచి మైలారం వరకు చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అడ్డుకుని, ఎమ్మెల్యే అండదండలతో పనులను తనకు ఇష్టం వచ్చిన విధంగా చేపట్టాలని కాంట్రాక్టర్ ను బెదిరిస్తున్నారని మైలారం మాజీ సర్పంచ్ అరికిల్ల ప్రసాద్, మాజీ ఎంపీటీసీ గడిపె విజయ విజయ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీటీ రోడ్డు పనులకు గాను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హయాంలో 2023 లో రూ. కోటి 60 లక్షల సీఆర్ఆర్ నిధులు మంజూరైనప్పటికీ పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు గుత్తేదారును బెదిరించడం వల్లే ఆయన పనులు ఆపివేశాడని చెప్పారు. అంతేగాక బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాల్సిన విధంగా కాకుండా బుచ్చిరెడ్డి తన స్వలాభం కోసం తన భూమి దగ్గరికి వచ్చే రోడ్డును చెరువులోకి వంకరగా పోయించాడని తెలిపారు. దాదాపు 200 మీటర్ల పొడవున చెరువు లోపల13 ఫీట్లు వెడల్పుతో రోడ్డు పోయించాడన్నారు. దళితులకు సంబంధించిన గోరీలను కూల్చి కొంత భూమిని తన వ్యవసాయ భూమిలో కలుపుకున్నాడు అన్నారు. రైతులు యథావిధిగా వెళ్లే బాటలో నుంచి కూడా వారిని వెళ్లనివ్వడం లేదని అన్నారు. నక్ష ప్రకారమే పెద్ద చెరువు కట్ట పనులు చేపట్టాలని, పనులు ఇష్టారీతిగా చేపట్టడం వల్ల మైలారం గ్రామంలోని దళిత కాలనీ ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోబోరని హెచ్చరించారు. కాబట్టి ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ దూదిపాల రాజిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ అరిజెల సునీత సాంబరెడ్డి, మాజీ సర్పంచ్ మస్కె సదయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు మస్కె సుమన్, మస్కె భాస్కర్, ఒంటేరు శంకర్, గడిపె చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 9:** ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్‌కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సీపీ



గమాట్లాడుతూ... తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపరిడెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.